Regd. No. M. 1118

వంపుటం 49 సంచిక

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 9-5-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

	రు.	న॥పై॥
సంవత్సరానికి చందా ...	28	00
అర్ధ సంవత్సరానికి చందా ...	14	00
మూడు నెలలకు చందా ...	7	00
నెల చందా (పోస్టుద్వారా) ...	2	50
విడిప్రతి సాధారణ దినములలో...		7
ఆదివారపు దినపత్రిక ...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి

బసంతకుసుమాకర రస

మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.

18/1 & 19, లోయర్ చిత్‌పూర్ రోడ్, కలకత్తా-1.

రష్యా - భారతదేశాలమధ్య విరోధంకోసం పాకిస్తాన్ మిత్రభేదం

కాశ్మీర్ సమస్యపై మద్దతుకు సమితిలో సోవియట్ ప్రతినిధివర్గంతో చర్చలు

నెహ్రూ కెనెడీ సాన్నిహిత్యంపట్ల దుగ్ధ: చైనాతో భారతవైరం అమెరికాప్రాపకేసని దుష్ప్రచారం

విశ్వరాజ్యసమితి, మే 9:

కాశ్మీర్ విషయంలో భారతదేశానికి సోవియెట్ రష్యా మద్దతు లేకుండా చేసేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదనీ, ఇక్కడి సోవియట్ ప్రతినిధివర్గంతో మంతనాలు ప్రారంభించిందనీ విశ్వజనసీయవర్గాలద్వారా తెలిసింది.

హిమాలయ సరిహద్దు సందర్భంలో భారతదేశానికి వ్యతిరేకంగా చైనాతో రాజకీయ సయోధ్యను సంపాదించగలిగిన పాకిస్తాన్ ఇప్పుడు రష్యాను తన వైపుకు తిప్పుకోవటానికి ముఖ్యంగా చెలరేగుతున్నది ఇదీ: అమెరికాలో కెనెడీ పరిపాలన ఏర్పడిన తర్వాత భారతదేశం ఆ దేశానికి మరింత సన్నిహితం అయింది. అమెరికా పాకిస్తాన్ సంబంధాలు బలహీనపడేట్లు చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని భావించబడుతున్నది.

అమెరికాకు పాకిస్తాన్ పన్నుగడలన్నీ బాగా తెలుసునని, అందుచేత కాశ్మీర్ విషయంలో మళ్ళీ త్వరలో భద్రతామండలి సమావేశం జరిపించటానికి అది చేస్తున్న ప్రయత్నాలకు ఏమీ ప్రోత్సాహం ఇవ్వటం లేదనీ అనిపిస్తున్నది.

ఇదిట్లా వుండగా సమితిలో భారతరాష్ట్రప్రతినిధి సి. ఎస్. ఝా న్యూజెర్సీలో ఒకచోట ప్రసంగిస్తూ భారతదేశంలో ఒక భాగమైన కాశ్మీర్‌ను స్వయం నిర్ణయాధికారం వుండాలనటం అసందర్భం, అసంగతంఅనీ, స్వయం నిర్ణయాధికారాన్ని అటువంటి సంగతి ధోరణిలో అమలు జరిపేటట్లయితే సమితిలోని ఎన్నో దేశాలు ఇప్పుడు ఉన్నట్లు ఉండజాలవనీ అన్నారు. అవన్నీకూడా ముక్కలు చెక్కలూ అయిపోతాయన్నారు.

ఆక్రమిక కాశ్మీర్‌లో అనేక వర్గాల తీవ్ర వ్యతిరేకత్వం

శ్రీనగర్, మే 8: పాకిస్తాన్, తన ఆక్రమించిన కాశ్మీర్ ప్రాంతపు సరిహద్దు గురించి చైనాతో సంప్రతింపులకు దిగటం, ఆ ఆక్రమిత ప్రాంతంలోని ముస్లిం మతాధిపతులకూ, రాజకీయ పక్షాలకూ ఎంతమాత్రం నచ్చలేదని అక్కడినుంచి వార్తలు వచ్చాయి.

ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వ ప్రస్తుత అధ్యక్షునికి ప్రతికూలమైన ముస్లిం మహాసభ ఈ విషయంలో ఇటీవలి చైనా పాకిస్తాన్ ఒప్పందాన్ని తీవ్రంగా ఖండించిందట.

సైనికశాసనం అమలులో వున్నప్పటికి కొన్నిచోట్ల బహిరంగసభలు జరిపి ఈ ప్రయత్నాన్ని నిరసిస్తూ, ప్రసంగాలూ, తీర్మానాలూ చేయడం జరిగిందట. ప్రముఖ ఉలేమాలు ప్రార్థనానంతరం ప్రసంగాలలోకూడా ఈ సంగతిని ప్రస్తావించి ఖండిస్తున్నట్లు తెలిసింది.

ముస్లిం మహాసభ కార్యకర్తలనూ, ఇతర రాజకీయపక్షాలవారినీ చాలా మందిని అరెస్టు చేశారటకూడా.

ఆప్రాంతంలో విశేషప్రచారం గల "జిహాద్" వార పత్రిక ఈ కాశ్మీర్ ప్రాంతాలను ఈ విధంగా 'ఎండి పళ్ళెంలో పెట్టి' చైనాకు సమర్పించటంవల్ల పర్యవసానం బహు ప్రమాదకరంగా వుంటుందని పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

జిల్ జిత్‌లో పలుకుబడిగల తెగల నాయకులు చైనాతో సరిహద్దును నిర్ణయించుకునే ప్రయత్నానికి ప్రతికూలంగా వున్నట్లు తెలిసింది.

తమ ప్రయత్నాలు కొనసాగిస్తారు.

బ్రిటన్ ప్రతినిధి శ్రీ మైకేల్ నేటి సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రతిపాదనలు రష్యాకుఎక్కువ ప్రయోజనకరాలనీ ఒకేపక్షానికి ప్రయోజనం కలిగించే ప్రతిపాదనలను అంగీకరించటానికి వీలులేదనీ అన్నారు. రష్యా చెప్పినట్లు అణ్వస్త్రాలను తీసుకొని వెళ్ళే రాకెట్లను అన్నిటినీ వాపసుచేసి విడిచి స్థావరాలన్నిటినీ ఖాళీచేస్తే, వాటో మిత్రరాజ్యాలపై దాడిజరిగితే వాటిని రక్షించటం అమెరికాకు అసాధ్యమని అన్నారు. ఇదిలావుండగా మొదటిదశలో అమలు సమయంలో రష్యా వద్ద తగినన్ని అణ్వస్త్రాలు ఇంకా మిగిలి ఉండగలవనీ, వాటివల్ల కమ్యూనిస్టుల పొరుగునవున్న పాశ్చాత్యరాజ్యాలకు ప్రమాదంఅనీ శ్రీమైకేల్ అన్నారు.

జెనీవా సమావేశాన్ని వాయిదావేసే ఏ ప్రతిపాదనయినా బ్రిటన్ వ్యతిరేకించ గలదని లండన్‌లోని బ్రిటిషు విదేశాంగశాఖ ప్రతినిధిఒకరు నేడు చెల్లడించారు.

రువాతి వస్తు గురించి నేను విశేషించి చెప్పనవసరంలేదు ఎంచేతంటే వారివాళ్ళ రాలేదు.

సైన్యాల తగ్గింపుకు అమెరికా తిరస్కృతి

ఆసియా, ఐరోపాలలో మిత్రదేశాల రక్షణ బాధ్యత తమపై ఉందని డీన్ రస్క్ జవాబు

జెనీవా, మే 8:

సమగ్ర నిరాయుధీకరణ ద్వారా సుస్థిరప్రపంచ శాంతిస్థాపన జరిగేవరకూ అమెరికాకు తన మిత్రరాజ్యాలను-అవి ఎక్కడ ఉన్నాసరే-రక్షించవలసిన బాధ్యత గలదని అమెరికా నేడు స్పష్టంచేసింది.

జెనీవా నిరాయుధీకరణసభ సర్వసభ్యసమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ రష్యాకు కూడ ఇలాంటి బాధ్యతలు కొన్ని ఉన్నాయనీ, అయితే ఈ బాధ్యతలు రష్యా వొదుగున, పమిపాన వున్న రాజ్యాలవరకే పరిమితాలనీ అయన అన్నారు.

తన భద్రతకు తగినంతమంది శిక్షితసైనికుల నటిపెట్టుకోవాలని అమెరికా వాంఛిస్తున్నదనీ, అలాకాకుండా అణ్వస్త్రాలకు మరీ ఎక్కువప్రాధాన్యత ఇవ్వవలసిరావచ్చునని శ్రీ డీన్ అన్నారు. సమర్థమైన అంతర్జాతీయ అజమాయిషీలక్రింద మూడుదశల సమగ్ర సాధారణ నిరాయుధీకరణ ఒప్పందంలో మొదటి దశలో తీసుకోవలసిన చర్యలపై ప్రసంగిస్తూ శ్రీ డీన్ మొదటిదశలో అమెరికా రష్యాలు రెండూ తమతమ బలాలను 21 లక్షలకు తగ్గించుకోవాలన్నారు. బలాల సంఖ్యను 17 లక్షలకు తగ్గించుకోవాలని రష్యా ప్రతిపాదించింది.

రష్యా మిత్రరాజ్యాలు రష్యాకుసమీపాన ఉన్నాయనీ, అమెరికా మిత్రరాజ్యాలు సుదూర ప్రాంతాలలో వున్నాయనీ అందువల్ల అమెరికా సూచించిన 21 లక్షల సైనిక సంఖ్యా బలం చాలా న్యాయమైనదనీ శ్రీ డీన్ వాదించారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధం విషయంలో నియమించిన ఉపసంఘం (అమెరికా, బ్రిటన్, రష్యా) నేటి మధ్యాహ్నం సమావేశం కావలసివుందికాని నేటి సర్వసభ్య సమావేశంలో అణ్వస్త్ర పరీక్షలపై అంతకు చర్చించవలసి ఉన్నందున ఉపసంఘ సమావేశాన్ని వారాంతానికి వాయిదా వేశారు.

నేటి ఇద్దరిసభ్యుల సమావేశం మొదటి దశ చర్యలను చర్చించినపిదప ప్రధమ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని గురువారం నాడు జరపాలని నిర్ణయించింది. ఈ లోపున అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల కొరకు చేయవలసిన విషయంలో ప్రతినిధులందరు సంప్రదింపులు జరపగలరని తెలిసింది.

అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ నేటి సమావేశంలో ప్రసంగిస్తూ అణ్వస్త్ర పరీక్షలు తమ వైఖరిని మార్చుకొనకపోయినా, మధ్య ప్రాచ్య, ఆగ్నేయాసియా రక్షణ కూటాలతో పాకిస్తాన్

అణ్వస్త్ర పరీక్షల పునః ప్రారంభానికి రష్యా నిర్ణయం

—మాస్కో రేడియో ప్రకటన

టోకియో, మే 8: అమెరికా పసిఫిక్‌లో అణ్వస్త్ర పరీక్షలు పునః ప్రారంభించవద్దన్న తాము కూడా అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభిస్తామని రష్యా నేడు జపానుకు చేసిన రేడియో ప్రసారంలో చెల్లడించినది.

"అమెరికా 'గురుత్వాకర్షణాత్మక చర్య'ను ఎదుర్కొలేకుండా కొనసాగించడాన్ని రష్యా చూస్తూ వూరుకోలేకపోవటం సహజం" అని కూడా రేడియో ప్రసారంలో పేర్కొనబడినది.

బ్రిటన్ లేదా అమెరికా అణ్వస్త్ర పరీక్షలను భూగర్భంలో జరిపి తాము రష్యా ప్రతిగా అణ్వస్త్ర పరీక్షలు జరుపుతుందని ప్రధాని క్రుశ్చేవ్ గతి మాసం బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌కు పంపిన 4 లేఖల మూటలతో కూడిన సమాధాన సందేశంలో విశదం చేశారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కుదుర్చుకొని, సంతకాలు చేయకపోవడిగా శ్రీ మాక్మిలన్ చేసిన విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ క్రుశ్చేవ్ పై సందేశాన్ని పంపారు.

ప్రాచీన భారత్ సంప్రదాయాలకు ప్రతిమూర్తి డా॥ ప్రసాద్

స్వాతంత్ర్యయోధుడుగా రిపబ్లిక్ అధినేతగా వారి అమూల్య సేవకు పార్లమెంటు సభ్యుల జోహార్లు

స్వాతంత్ర్యాన్ని పదిలపరచుకొంటూ, ప్రజాస్వామ్య విజయానికి ఎన్నికల ఖర్చు తగ్గించుకోవాలని రాజేన్‌బాబు సలహా

న్యూఢిల్లీ, మే 8:

భారత స్వాతంత్ర్యసమరయోధుడుగానూ, భారతరిపబ్లిక్ అధినేతగానూ, బాబూ రాజేంద్రప్రసాద్ దేశానికి చేసిన అమూల్యసేవను ప్రస్తుతిస్తూ, రాష్ట్రపతి పదవీవిరమణ సందర్భంలో పార్లమెంటు ఉభయసభల సభ్యులు వారికి నేడు వీడ్కోలు పత్రం సమర్పించారు. ప్రాచీన భారతదేశానికి చెందిన ఉత్తమసంప్రదాయాలకు ప్రతిమూర్తిగా జోహార్లర్పించారు.

లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్ ఆ పత్రాన్ని చదివారు. రాజేంద్రప్రసాద్ ఇందుకు సమాధాన మిస్తూ "దేశానికి స్వాతంత్ర్యం పరమపవిత్రమైనదని, అయితే, ఆ స్వాతంత్ర్యరక్షణకు నిర్వహించాల్సిన గొప్ప బాధ్యతలుకూడా ఉన్నవని, అవి సమర్థంగా, నైపుణ్యంగా నిర్వహించకపోతే స్వాతంత్ర్యం నిస్సారమై పోగలదని హెచ్చరించారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య జయప్రదం కావాలంటే ఎన్నికల ఖర్చులు బాగా తగ్గించివేసి, ఎన్నికలలో జనసామాన్యం పాల్గొనే వీలు కల్పించడం ముఖ్యమని సలహా ఇచ్చారు.

రాష్ట్రపతి పదవినుంచి విరమిస్తున్న డా॥ రాజేంద్రప్రసాదును నిన్న సాయింత్రం యిక్కడి పార్లమెంటు భవనంలోని మధ్యహాలులో ఏర్పాటు చేయబడిన ఉత్సవంలో పార్లమెంటు సభ్యులు వీడ్కోలు యిచ్చినప్పటి దృశ్యం సదస్యులను నిజంగా కదలించివేసింది.

వారితరఫున రాష్ట్రపతికి సమర్పించబడిన అభివందన పత్రాన్ని లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుమ్‌సింగ్ చదివారు. ప్రాచీనమైన యీ భారతభూమిలోని విశిష్ట సంప్రదాయాలు ఆయనలో మూర్తీభవించాయని యీ పత్రం అభివర్ణించింది.

"నిరాడంబరమైన మీహామ్య స్వభావము, మీ నిష్కాపట్యము, మానవత్వంలో మీకుగల అమాయకమైన విశ్వాసము అందరి మన్ననలకందుకున్నది. మీ సుగుణసంపత్తి ద్వారా రాష్ట్రపతి పదవికి మీరొక ప్రత్యేకతనాన్ని ప్రాధాన్యాన్ని ఆపాదింపజేశారు" అని యీ పత్రం పేర్కొన్నది.

దేశ స్వాతంత్ర్యాన్ని పటిష్టం చేయటంలో మరింత ఉద్ధృతంగా కృషిచేయటానికి సభ్యులు తమకుతాము అంకితం చేసుకోవాలనీ, క్షుద్రమైన కులమతభాషా విభేదాలను త్రోసిపుచ్చి దేశంలోని అందరి శ్రేయస్సుకు పాటుపడాలనీ ఆశువుగాచేసిన తమ ప్రసంగంలో రాష్ట్రపతి ఉద్బోధించారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ చేస్తున్న విధానాన్ని ప్రస్తావించి యీ ప్రయోగం పూర్తిగా జయప్రదం కావాలంటే అభ్యర్థులు రాజకీయ పార్టీలమీదగాని ముద్రాల మీదగానీ ఆధారపడవలసిన అవసరం లేకుండా వారు భరించవలసిన ఎన్నికల ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని డా. ప్రసాద్ సూచించారు.

రాష్ట్రపతికి సమర్పించిన యీ అభివందనపత్రాన్ని పట్టుపత్రంమీద ముద్రించిజరదంతిపుపెట్టెలో భద్రపరచి యిచ్చారు. పార్లమెంటు సభ్యులు పేర్లున్న ఒకదీర్ఘజాబితాను బహుపసందైనతివాచీపీఠంగూడా ఆయనకు బహూకరించారు.

సభ్యులు తమపట్ల చూపిన ఆదరాభిమానాలకు తమకు సమర్పించిన బహుమతులకు కృతజ్ఞత తెలుపుతూ సభ్యుల పేర్లున్న యీ జాబితాను ఎంతో విలువైనదిగా తాను భావిస్తున్నానని దీనిని అతిజాగ్రత్తగా భద్రపరచుకోనగలవనే ఆశిస్తున్నానని డా. రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

ఈ ఉత్సవం ఆఖరున సభ్యులు పార్లమెంటుభవనంలోని మైదానం మీద డా॥ ప్రసాద్‌కు వీడుకోలు చేశారు.

తమ ప్రసంగంలో రాష్ట్రపతిఇంకా యీ విధంగా తెలియజేశారు.

"స్వాతంత్ర్యానంతరం, దేశంలో ఏర్పడిన ప్రభుత్వంతోకలసి పనిచేయగలగటం, అంతకుముందు స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొనగలగటం నా అదృష్టం. స్వాతంత్ర్యసాధనలో మరింతగా త్యాగాలుచేయవలసిన అవసరమున్నట్లు నేను తరచు భావిస్తూ వచ్చాను. స్వాతంత్ర్యం అనేది ఎంతో ముఖ్యమైనది ఎంతో ఎటువైపదీ మూర్తిమే కాకుండా ఎంతో బాధ్యతతో కూడినది. మహత్తరమైన ఆ బాధ్యతను బుద్ధిపూర్వకంగానూ, చాకచక్యంగానూ, సమర్థంగానూ నిర్వహిస్తే తప్ప ఆ స్వేచ్ఛబలిపోవచ్చు.

"ఈరోజున యీ 12 సంవత్సరాల దేశచరిత్రను ముఖ్యంగా మన విజయాలను యీ విజయాల నిమిత్తమిక్కిలిగా యీ విజయాలు మనకు పాధించిపెట్టిన భవిష్యదభివృద్ధి అవకాశాలను మనము గమనించినప్పుడు పీటితో వివిధంగాను తీసిపోని యితరవిషయాలను గూడా మనము విస్మరించలేకపోవచ్చు.

నైతిక ఆధ్యాత్మిక అభివృద్ధి

దేశంయొక్క ఆర్థిక విజయాలతో పాటు, ఆ ప్రజల నైతిక ఆధ్యాత్మిక, అభివృద్ధినిగూడా ముందుకు తీసుకొనిపోవటానికి మనము యత్నించాలి. దురదృష్టవశాత్తు, మనము ఆశించిన విధంగా పనులు "జరగటంలేదు. "ఇక్కడ, అక్కడ," సర్వత్రాగూడా మన ప్రతిష్టకు అనుగుణంగా పనులు జరుగకపోవటం మనం చూస్తూనే ఉన్నాము. అలాంటి దోషములను నిర్మూలించవలసిన బాధ్యత మన అందరి మీదా వుంది.

ఈ రాష్ట్రానికో లేదా ఆ రాష్ట్రానికో కలిసిఉన్న ఒక ప్రత్యేకప్రాంతం కానీయండి, ఒకేసదిగాని, లేదా కొన్ని వదుల సముదాయానికి చెందిన జనాల పంపిణీ కానీయండి, దేశంలో యీ ప్రాంతంలోనో లేదా యింకోప్రాంతంలోనో ఫ్యాక్టరీలు, పరిశ్రమలు నెలకొల్పేవిషయం కానీయండి-యీ విషయాలన్నీ మనలో విభేదాలు కల్పించటానికి దోహదం కలిగిస్తాయి. వీటిలో ఏఒకటి జయప్రదం కావాలన్నా మన అందరి సమైక్యకృషి అవసరం.

సౌరిన కాంమవంతియు అమెరికా అది విదామల పొగాకున ప్రహ్మాండ శక్తియొక్క వర ప్రసాదమని పూజింపెవారు. వందుగ అతనను యాంతండ యాప్రతిపోనమంతండ పొగాకు విరజల్లు ఎరేరి. అవన్నపై కాంమంతండ పొగాకు పొడిగారిలో వల్లదేరి. పమ్రదేవుల్ చేవడ శేకపోయినప్పుడు అది విదామల పొగాకు ఉపనంత రాసిలో ఆక్కడక్కడా వల్లేవాడు.

పొగాకు గాథ...2



GT. 702 TEL Greens' Adv.

నాంథా ఆక్రమణ:

సమితి పర్యవేక్షక సంఘానికి లావోస్ ప్రభుత్వ నిరసన

తటస్థ పథేట్ లావో నాయకులతో చర్చకు భారతప్రతినిధి అవతార్ సింగ్ సన్నాహాలు

వియన్‌తియాన్, మే 9:

ఉత్తర లావోస్‌లోని నాంథా పట్టణాన్ని కమ్యూనిస్టు పథేట్ లావో దళాలు గత ఆదివారంనాడు వశపరచుకొనడంపై లావోస్ మిత్రవాదపక్షప్రభుత్వం అంతర్జాతీయ యుద్ధవిరమణ పర్యవేక్షకసంఘానికి నిన్న నిరసనను అందజేసింది.

ఈ నిరసనపై తటస్థ విధానవర్గ నాయకులతోను, పథేట్ లావో నాయకులతోను చర్చించేందుకై బుధవారం నాడు (9 వ తేదీ) ఖంగ్ ఖాకుతానూ, కెనడా, పోలెండు ప్రతినిధులూ వెడుతున్నట్లు పర్యవేక్షక సంఘ అధ్యక్షుడు శ్రీ అవతార్ సింగ్ ఏ. ఎఫ్. ఐ. విలేఖరికి తెలియజేశారు.

ఉభయపక్షాల వాదనలు విన్నమీద ఆ యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘించబడినదీ లేదీ నిర్ణయించవలసివుందని ఆయన వ్యాఖ్యానించారుకూడా.

లావోస్ విదేశాంగమంత్రి సమితిలో లావోస్ ప్రతినిధి అయిన శ్రీ సిసౌక్ వాంపాసౌతో సుదీర్ఘ సంభాషణలు జరిపినట్లు వియన్‌తియాన్‌లో నిన్న ప్రకటన వెలువడింది. శ్రీ సిసౌక్ పథేట్ లావోల దురాక్రమణ చర్యలకు తీవ్ర నిరసన తెల్పినట్లు భావిస్తున్నారు.

నాంథా ఆక్రమణద్వారా యుద్ధవిరమణ ఒప్పందాన్ని పథేట్ లావో ఉల్లంఘించడంపై అమెరికా, బ్రిటన్‌ల మధ్య సంప్రతింపులుకొనసాగుతున్నట్లువాషింగ్టన్‌లో వార్త వెలువడింది. తిరిగి యుద్ధవిరమణ సాధించడంపై పాశ్చాత్య అగ్రరాజ్యద్వయం ఆలోచనలు జరుపుతున్నవి.

బ్రిటన్, అమెరికాల ఆందోళన

గ్రోమికోకు వెల్లడి

మాస్కో, మే 9: ఇద్దరిటి బ్రిటిష్, అమెరికన్ రాయబారులు విడివిడిగా సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోను కలుసుకొని లావోస్‌లో పరిస్థితిపట్ల తమతమ ఆందోళనను వ్యక్తపరిచారు.

అవతరం బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ గాబర్స్ విలేఖరులతో ముచ్చటిస్తూ జెనీవా మహాసభ సహాధ్యక్షులుగా బ్రిటన్ తన ఆందోళనను వ్యక్తపరిచిందన్నారు.

నాంథాపై ప్రధానమైన ముట్టడిని చైనా, ఉత్తర వియత్‌నామ్ దళాలు పాల్గొనిచినట్లు లావోస్ ప్రభుత్వం ఆరోపించినట్లు వియన్‌తియాన్‌నుంచి వార్త అందింది.

జెనీవాలో జరిగిన లావోస్ మహాసభ సంఘాధ్యక్షుడు శ్రీ మాల్కమ్ మాక్డొనాల్డ్ విదేశాంగమంత్రి సమితిలో లావోస్ ప్రతినిధి అయిన శ్రీ సిసౌక్ వాంపాసౌతో సుదీర్ఘ సంభాషణలు జరిపినట్లు వియన్‌తియాన్‌లో నిన్న ప్రకటన వెలువడింది. శ్రీ సిసౌక్ పథేట్ లావోల దురాక్రమణ చర్యలకు తీవ్ర నిరసన తెల్పినట్లు భావిస్తున్నారు.

పంజాబీ సుబా వాయిదా వేయవచ్చు —తారాసింగ్

చైనాపాకిస్థానకుట్ర ఎదుర్కోడమే ఇప్పుడు ముఖ్యమనిసిఖ్ హిందూప్రజలకు హెచ్చరిక

లూధియానా, మే 8: "అన్ని సమస్యలు—చివరికి పంజాబీ సుబా వ్యవహారాన్నికూడా పక్కకుపెట్టి చైనా పాకిస్తానులవల్ల రానున్న ప్రమాదం కేసి అంతా దృష్టి మరల్చి హెచ్చరికగా వుండాలని" అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు ప్రకటించారు.

"రాజకీయ వైషమ్యాలను మరచి పాండిని ఆయన యీ సమయంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జాతీయంగా ఐక్యత అవసరమైన తరుణం వచ్చిన్నమైందని ఆయన పత్రికల వారికి చెప్పారు.

కావలెను

సంయుక్త పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, నందు రు. 150—15—300 జీతము గ్రేడు నందు ప్రొడక్షన్, ఎగ్జిక్యూషన్, డిజైనింగ్ పనులపై ఆధిపత్యము నిర్వహించుటకు ఒక ఆఫీసరు కావలెను. మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్‌షిప్ డిప్లొమా కాంది, కనీసము మూడు యేండ్లు అనుభవము కలిగియున్న వారుమాత్రమే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఎగ్.ఐ.సి. లిమిటెడ్, బషీర్ బాగ్, హైదరాబాద్, (ఎ.పి.)వారికి 10-5-62 తేదీకిలోగా స్వయముగా గాని, పోస్టుద్వారా గాని దరఖాస్తుచేయ గోరవలసినది.

రంగరాయ మెడికల్ కాలేజి

(కాకినాడ, మెడికల్-ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిస్టర్డు) వారిచే ప్రతిపాదింపబడిన సంస్థ)

(ఆంధ్రా యూనివర్శిటీకి అనుబంధము చేయబడినది)

1962-63 అకాడిమిక్ సంవత్సరమునందు కాకినాడ, రంగరాయ మెడికల్ కాలేజీలో ప్రారంభింపబడు (లోగడ క్రీప్రాథమికపదవి కోర్సు అని పిలువబడుచుండిన) I వ సంవత్సరం ఇంటర్మీడియెట్ ఎం. బి. బి. ఎస్ కోర్సునందు ప్రవేశించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదార్లు 1962 జూన్ 20 తేదీలోగా ఆంధ్రా యూనివర్శిటీలో ఫిజికల్ అండ్ బయోలాజికల్ సైన్సులలో పి. యు. సి. పరీక్షు ఉత్తీర్ణులయిండవలెను. లేదా దానికి సమానమైన యూనివర్శిటీ పరీక్షయందు నెగ్గియుండవలెను. దరఖాస్తు చేయు అభ్యర్థులు పార్టు III గ్రూప్ సబ్జక్టులందు 45% తక్కువగాని విధముగా మార్కులు పొందియుండవలెను.

కాలేజి 1962 జూలై 7 వ తేదీన తెరువబడును. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారము కావలసినవారికి, వారినుండి మనియార్డరుద్వారా రు. 2/-(రెండు రూపాయలు) మాత్రం మరియు 0-35 న.పైసల పోస్టేజి స్టాంపు అంటించబడిన పెద్దపైజి కవరు,అందగా నేపంపబడును

ఎం. వి. కృష్ణారావు,
డైరెక్టరు,
ది మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ(రిజి)
రంగరాయ మెడికల్ కాలేజి,కాకినాడ

గిజెంగా ప్రత్యేక హక్కులు రద్దు

లిస్బొపాల్డ్‌విల్లి, మే 7: కాంగో పార్లమెంటు దిగువసభ నేడు మాజీఉపప్రధాని ఆంటోనీ గిజెంగాకు, పార్లమెంటు సభ్యుడుగాగల ప్రత్యేకహక్కులను రద్దుచేసివేసింది. ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రేరేపించాడని ఆయన పై నేరంకూడా మోపింది.

ప్రత్యేక హక్కులు రద్దుచేసే ప్రతిపాదనకు 64 మంది అనుకూలంగా, 22 మంది ప్రతికూలంగా వోటుచేశారు. 8 మంది వోటు చేయలేదు.

శ్రీ గిజెంగా జనవరినుంచీ ఒకచోట నిర్బంధంలో వుంటున్నారు. ఆయన కాటాంగీ విల్లిలో సైనిక తిరుగుబాటును ప్రోత్సహించాడని పార్లమెంటు నియమించిన సంఘం ఒకటి, పరిశీలనానంతరం, నిర్ణయించింది.

దండకారణ్య - బలంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు

నెం. కేబి/5కె/62/3-5-62

కొత్తవలస-కైలదిల్ల కొత్త రైల్వే లైను నిర్మాణము సందర్భములో "జగదల్ పూరువద్ద సిబ్బంది నివాసగృహములకు, శాశ్వత నీటిసరఫరా యేర్పాటు చేయుటకు అనుభవపరులైన కంట్రాక్టర్లనుండి,నిర్ణయించిన ఫారములలో సీలు వేసిన టెండర్లు 7-6-62 తేదీ సా॥ 3 గం॥ల వరకు అందుకొనబడును. ఈ టెండర్లను అదేదినము సా॥ 3-30 గంటలకు యీ క్రింది సంతకముదారువారి ఆఫీసులో తెరువబడును. ఈ టెండరునకు ఎర్నెస్టు సొమ్ము రు 2,900.

2. కాంట్రాక్టు పరతులతో గూడిన టెండరు ఫారములు మొదలుకొనుటకి రు.5 (ఐదు రూపాయలు మాత్రము) డివిజనల్ సూపర్డ్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, జగ్‌దల్‌పూర్ వారికి స్వయముగా గాని లేక మనియార్డరుద్వారా గాని చెల్లించి సదరు రసీదును యీ ఆఫీసునకు చూపించి, తేదీ 6-6-62వరకు దిగువసంతకపుదారుని ఆఫీసులో పని చేయు యే దినములలోనైనను టెండరు డాకుమెంట్లను పొందవచ్చును. ఈసొమ్ము తిరుగు జమరాదు.

చీఫ్ ఇంజనీర్,
దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, జగదల్ పూర్.

క్రీడారంగం

ఆసియాక్రీడోత్సవానికి భారత జట్టు:

హైదరాబాద్‌లో శిక్షణకు 32 మంది ఆటగాళ్ళకు పిలుపు

అప్పలరాజు, నయీం, అఫ్జల్, సలీమ్‌లకు ఆహ్వానం

బొంబాయి, మే 8:

ఆగస్టులో జకార్తాలో జరిగే ఆసియా క్రీడోత్సవానికి భారత ఫుట్ బాల్ టీమును ఎన్నుకొనే సందర్భంలో మే 21 వ తేదీ నుంచి హైదరాబాద్‌లో శిక్షణ కేంద్రం నిర్వహించబడనున్నట్లు అఖిలభారత ఫుట్ బాల్ సమాఖ్య నిన్న నిక్కడ ప్రకటించింది.

శిక్షణకై ఆహ్వానించిన ఆటగాళ్ళలో హైదరాబాద్ ఆటగాళ్లు నయీమ్, అఫ్జల్, సలీమ్ రైల్వే ఆటగాడు అప్పల రాజు కలరు.

మైసూర్ నుంచి థామస్, సర్మద్, కాలియర్, మన్నుగం, పటరాజన్, రైల్వేస్‌నుంచి జానకిరామ్, వారాయణ్, ఎమ్. జెరోమ్, సిన్హా, ముఖర్జీ టుర్కీ ఆహ్వానించబడినారు.

వివిధ ప్రాంతాలనుంచి మొత్తం 32 మందిని ఆహ్వానించారు.

శిక్షణ మూడు దశలలో జరుగుతుంది. మొదటిదశ మే 21 వ ప్రారంభమై జూన్ 20 వ తేదీలో అంతమౌతుంది.

మైలవరంలో క్రీడోత్సవం

మైలవరం, మే 8: కృష్ణా జిల్లా క్రీడోత్సవాలు మైలవరం బోర్డు హైస్కూలు గ్రౌండ్సులో మైలవరం పూర్వవిద్యార్థి సంఘమువారిచే మే 2 నుండి 4 వరకు నిర్వహించబడినవి.

4 వ తేదీ సాయంత్రం విజేతలైన క్రీడాకారులకు సన్మానసభ ఏర్పాటు చేయబడింది. సభకు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ వరకాంతారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్ నివేదిక ప్రవేశపెట్టిన తరువాత గొల్లపల్లి హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సత్యనారాయణ విజేతలకు బహుమతిప్రదానం చేశారు.

ఫలితములు

బ్యాట్ మింటన్: (1) సోషల్ క్లబ్ విజయవాడ, (2) బాలకృష్ణ బ్లబ్" నూజివీడు, వాలీబాల్ (1) ఎమ్. సి. ఎఫ్. స్పోర్ట్సు యూనియన్, విజయవాడ. (2) వెంకటేశ్వరా క్లబ్ అసోసియేషన్, విజయవాడ. చెడుగుడు: (1) కోటేశ్వరా మెమోరియల్ టీము, కోడూరు. (2) ఎమ్. బ్రదర్స్,కోడూరు.

పోషల్ సర్వీసులో హెల్పు న్న కార్యకర్తలకు క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికేట్లు బహూకరించారు.

తదుపరి మైలవరం లోగల హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కె. సీతారామమూర్తి క్రీడోత్సవాల నిర్వహణపై ప్రసంగించిన పిదప కార్యదర్శి వందనసమర్పణ అనంతరం బాలబాల్యుం వధ్యులచే "ఆడవి", "వాపస్", "ఘూలాలోకంలో యమలోకం" నాటికలు ప్రదర్శించబడినవి.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త రికార్డులు

బుడాపెస్ట్, మే 7: వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో క్రింది ప్రపంచ ప్రమాణాలు సాధించబడినవి:

రైట్ హెవి వెయిట్: ప్రెస్-242½ పౌనులు—గ్యోర్గీ వెరెస్ (హంగరీ).

ఈయన మూడు రీతులలోను కలిపి 1002½ పౌనుల బరువు ఎత్తారు.

ఫెదర్ వెయిట్: ప్రెస్—272¼ పౌనులు-ఇమ్రి ఫోల్డి.

వివాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 7: వాహినీ, విజయ స్టుడియోల అధిపతి శ్రీ చక్రపాణి ద్వితీయ కుమారుడు చిరంజీవి సుధాకర రావుకు శ్రీ పర్వతనేని భూపయ్య కుమార్తె చి॥ సౌ॥ శారదకు ఇక్కడ నిన్న ఉదయం కృష్ణా జిల్లా రైస్ మిల్లర్ల సంఘభవనంలో వివాహమైంది. సి పి పటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి. రామారావు, డైరెక్టర్లు శ్రీ కె. వి. రెడ్డి, ప్రసాద్, బి. నాగిరెడ్డి దంపతులు, శ్రీయుతులు సి. హెచ్. పూర్ణచంద్రరావు (విజయా పిక్చర్స్), కాట్రగడ్డ శ్రీనివాసరావు (నవయుగ), సి. హెచ్. రామారావు (శారికా), ఇతర ఫిల్మ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీల అధిపతులు, పురప్రముఖులు వివాహానికి హాజరయ్యారు.

మద్రాసులో విందు

మద్రాస్, మే 8: శ్రీ చక్రపాణి (శ్రీ ఎ. వి. సుబ్బారావు) గారు తమ ద్వితీయ కుమారుడు చి॥ సుధాకరరావుకు శ్రీ పర్వతనేని భూపయ్యగారి కుమార్తె చి॥ సౌ॥ శారదతో వివాహం జరిగిన సందర్భమున నిన్న సాయంత్రము పడమటలిలోని విజయా గార్డెన్స్ లో సత్కారం విందుచేశారు. సినిమాపరిశ్రమలోని ప్రముఖులు, పత్రికా సంపాదకులు పురప్రముఖులు, పలువురు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. విందు అనంతరము నృత్యప్రదర్శనము జరిగింది.

1956 కంపెనీల చట్టం విషయములోను తాజ్ గ్లాస్ వర్క్స్ లిమిటెడ్

(లిక్విడేషనులో నున్న కంపెనీ)

విషయములోను

O. P. 34/1958 లోని O. S. A నెం. 2/1959 యందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారీచేసిన 24-11-1961 తేదీగల జడ్జిమెంటుమీద నెం: 246/1962 సివిల్ అపీలుమీద 12-4-1962 తేదీగల సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియావారు జారీచేసిన డిక్రీనుసరించి అఫిషియల్ లిక్విడేటరు, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారిచే ఈ క్రింద వివరింపబడిన ఆస్తులను, మొత్తముగా గాని,లేక యూనిట్లు లేక యూనిట్ గా విభాగించిగాని కొనదలచిన వారినుండి 1962 జూన్ 15 వ తేదీ సా॥ 4-30 గంటలవరకు ఆఫర్లు కోరబడుచున్నవి.

అమ్మబడు ఆస్తులు:

యూనిట్ I. సికిందరాబాద్ నుండి బొంబాయికి పోవు ప్రధాన రైలు మార్గము ప్రక్కగా పవన్ నగర్ స్టేషన్ లెవెల్ క్రాసింగు సమీపమున, కార్మిక వసతి గృహాలతో మొత్తము విస్తీర్ణము సుమారు 30-00 ఎకరములు గల భూమి.

యూనిట్ II పూర్తిగా ప్రహారీ గోడ చేయబడిన భూమి, బిల్డింగులు చేరి 17 యకరముల విస్తీర్ణం. ఇందులో కంపెనీకి చెందిన ఫ్యాక్టరీ బిల్డింగులు ఆఫీసులు అన్నియు సెలకొల్పబడియున్నవి.

యూనిట్ III ఫర్నేస్ కన్‌స్ట్రక్షన్ సామగ్రి — సిలికాబ్రాకులు అనేక ఆకారములు,పరిమాణములవి (కొన్ని దిగుమతి సామగ్రి)యు కొలిచయిటు కలు మరియు బ్లాకులు వగైరా.

యూనిట్ IV కట్టడము సామగ్రి—పలు రకములైన, పరిమాణముల యినుప గర్డర్లు,ట్రస్సెస్‌లు, ఫ్లాట్సు,గుండ్రని బార్సు వగైరా.

యూనిట్ V టీటుగ్లాస్ మెషినరీ.

యూనిట్ VI గ్లాస్ తయారు చేయు సామగ్రి — ఇందు విదేశీ తయారైన సెమి ఆటోమేటిక్ మిషనులు మరియు హోలోవేర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, ప్రెసెస్, కటింగు అండ్ మెల్టింగ్ ప్లాంటు, వర్కుషాపు మెషినరీ, స్మిథింగ్ అండ్ కార్పెంటరు షాపుమెషినరీ,మరియు ఎలెక్ట్రిక్ వెల్డింగ్ ఎక్విప్‌మెంటు వగైరా.

యూనిట్ VII: అనేక రకములైన పోత యినుము మూసలు(కొంతవరకు విదేశీ తయారు), అనేక రకములైన సీసాలు, లోటాలు, గ్లాసులు, పాచర్లు, ప్లేట్లు, జాడీలు, ఎలెక్ట్రిక్ షేడ్స్ వగైరా.

యూనిట్ VIII: లారీ బేయింగు షెడ్డు, ఆట్లాస్ తయారు, 10టన్నులు తూచగల కపాసిటీ గలది.

యూనిట్ IX: ఫర్నీచరు మరియు ఫిక్స్చర్లు.

యూనిట్ X: గ్లాస్ సామగ్రి తయారునకు కావలసిన ముడి సామగ్రి.

యూనిట్ XI: ప్లాట్సు సామగ్రి.

ఒక్కొక్క యూనిట్‌లోను గల ఆస్తుల పూర్తి వివరములు, పేలు మరతులు కావలసినవారు అఫిషియల్ లిక్విడేటరువారి ఏజెంటు ద్వారా నెం: 3-4-854, బర్కత్ పుర, హైదరాబాద్, ఫోన్ నెం. 34565, నుండి పొందవచ్చును.

ఆస్తులను తనిఖీ చేసికొన గోరువారు యేజెంటు ఈ తిర్యువలమీద పని దినములలో పని వేళలలో యే వారైనను చూచుకొనవచ్చును.

ఎ. లక్ష్మణరావు,
అఫిషియల్ లిక్విడేటర్ యేజెంటు,
తాజ్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) హైదరాబాద్.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామకాలంలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం.వెంటనేవ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

ఫిలింస్ డివిజన్

వారి ప్రదర్శనములు

పిల్లల థియేటరు, మౌంట్ రోడ్. 1962 మే 7నుండి మే 10వరకు రోజూ సాయంత్రం 6 గంటలకు

ప్రోగ్రాము

కార్టూన్ నేషనల్ పార్క్ (కలర్), సింఫొనీ ఆఫ్ లైఫ్, కేరళ,చిల్డ్రన్ మూవికెన్ నెం: I, (మెర్రీ-గో-రౌండ్) మరియు సరికొత్త వార్తా చిత్రములు.

ప్రవేశ రుసుం: రు. 0-25.

ది కే. సి. పి. లిమిటెడ్,

38. మౌంట్ రోడ్, మద్రాసు-6

నోటీసు

శ్రీ శ్రీరాములుగారి కుమారుడు శ్రీ పాట్లూరి గోపాలకృష్ణయ్య, హనుమన్ పేట, విజయవాడ వారిపేర 1959 ఆగస్టు 1 వ తేదీ జారీచేయబడిన వాటా 1 టికి రు.10/-విలువగల 180 బోనస్ యూనిట్లవాటాలకు సంబంధించిన 277 నెంబరు గల అలాట్‌మెంటు లెటరు పోయినదని నోటీసు వచ్చినందున, యీ ప్రకటన తేదీ లగాయతు ఒక నెల లోగా రెట్టి అక్షేపణలు కంపెనీకి దాఖలుకాకున్నయెడల పైపార్టీ పేరున, పై వాటాలకుమారుగా 180 యూనిట్లవాటాలసర్టిఫికేట్లు జారీచేయ బడునని యీనోటీసు ద్వారా తెలుపడమైనది.

ఫార్ ది కే.సి.పి. లిమిటెడ్
వి. రామకృష్ణ సన్సు ప్రైవేట్ లి॥
మద్రాసు-6, 4-5-62. వి. ఎల్. దత్, డైరెక్టరు.
మేనేజింగు ఏజెంట్సు

గరువుమాలపల్లి కమ్యూనిస్టు సభ్యుని హత్య కేసు

3 గురు ముద్దాయిలకు యావజ్జీవఖైదు: కృష్ణా జిల్లా సెషన్సు జడ్జి తీర్పు

బందరు, మే 6: డివిజనల్ కాపర్చు చిలకలపూడి గరువుమాలపల్లి కాపురస్తుడు గుర్రం అక్కయ్య కుమారుడు శ్రీహరిని గత జనవరి 9 వ తేదీ రాత్రి ఖూనీచేసినందుకు చాట్రగడ్డ కోటయ్య, చిక్కా ఇస్పాక్, మాతంగి ప్రేమానందం అనేవారికి యావజ్జీవకారాగార శిక్ష విధిస్తూ కృష్ణాజిల్లా అడిషనల్ జడ్జి శ్రీ కె. చంద్రపాల్ నిన్న తీర్పు యిచ్చారు. మరో ముద్దాయి మాతంగి జీవదానును నిర్దోషిగా విడుదలచేశారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఈ కేసు సంగ్రహ వివరాలిలా: గుర్రం శ్రీహరి కమ్యూనిస్టు పక్షపాతుడు. కోటయ్య, ఇస్పాక్‌లు జనసంఘపార్టీ తరపు ప్రచారకులు. మాతంగి దేవదాసు, ప్రేమానందం అనేవారు కోటయ్య, ఇస్పాక్‌ల అనుచరులు. వీరానికి రెండు మాసాలముందు 'ఓటు ఎవరికి' అన్న నాటక సందర్భంలో శ్రీహరి, అతని అనుచరుడు చాట్రగడ్డ కారి, ముద్దాయి లైన కోటయ్య, ఇస్పాక్‌ల మధ్య జెండాలనుగురించి వివాదం జరిగిన సందర్భంలో మొదటి ముద్దాయి లిరువురు ప్రాణాలు తీస్తామని శ్రీహరిని బెదిరించారు. వారం తరువాత గ్రామంలోని రామాలయంవద్ద వుంచబడిన కమ్యూనిస్టు పార్టీ జెండాను కోటయ్య, ఇస్పాక్‌లు చించి, కమ్యూనిస్టు పార్టీ తిరస్కరణ పనిచేస్తున్న శ్రీహరిని, కారిని చంపెదమని బెదిరించారు. ఈ కార్యక్రమంతో 9-1-62 రాత్రి తన తాలూకు ధాన్యరాశిని కాపలాకాస్తున్న శ్రీహరిని మాతంగి ప్రేమానందం దగ్గరికి పోనీ వున్న పెట్రోమాక్సు లైటు వద్దకు పిలిపించి గొడ్డలి, కత్తితో చావబొడి మేరుగు పున్నయ్య పొలములో శవమును పడవేశారు."

ప్రాసిక్యూషన్ తరపున కృష్ణా జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జి. ఎస్; ప్రకాశరావు, ముద్దాయిల తరపున శ్రీ మండలి మాధవరావు వాదించారు.

ఏలేశ్వరం పంచాయతీకి బహుమతి

ఏలేశ్వరం, మే, 8: మంచి కంపోస్టు ఎరువులు ఎక్కువగా తయారుచేసినందుకు ఏలేశ్వరం పంచాయితీ జిల్లాతీర్మదాయాధికారి (ప్రతిపాడు పంచాయతీ సమితిద్వారా వెండిషీల్డును బహూకరించారు.

కవులకు కల్పవృక్షం: పేదలపాలిటి పెన్నిధి

దేశోద్ధారక దివ్యస్మృతికి రాజధానిసభలో భక్త్యంజలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారు కవులపాలిట కల్పవృక్షమని, పేదలను కరుణించి ఆదరించే కరుణానిధియని శ్రీ పన్నిధానం సూర్యనారాయణశాస్త్రి ఆదివారము సాయంత్రము నవ్యాంధ్ర కళాకేంద్రమువారు సీతాఫల్ మండిలో జరిపిన దేశోద్ధారకవర్ధంతి సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు. కళాకేంద్ర ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. యన్. చలపతిరావు స్వాగతము చెప్పారు.

శ్రీ సూర్యనారాయణశాస్త్రి ప్రసంగిస్తూ దేశోద్ధారకుడు, విశ్వదాత, కళాప్రపూర్ణుడు అన్న బిరుదులకు శ్రీ నాగేశ్వరరావుగారు చక్కగా తగిన వారన్నారు.

"నాగేశ్వరరావుగారు కవుల పాలిట కల్పవృక్షము. ఎందరో కవులకు గుప్పదానాలు చేశారు. పేదలను కరుణించే స్వభావము వారిది. రాజకీయాలలో ప్రవేశించి దేశాన్ని ఉద్ధరించడానికి పడుముకట్టారు.దేశోద్ధారకులయ్యారు. ఎందరో దేశభక్తులకు వారు ఆధారమైనారు. వారి ఆధారము, అండ లేకుంటే, వారి సంపదబలం లేకుంటే ఆంధ్రరాజకీయాలు వెనుకబడేవి."

శ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రి విశ్వదాతి ప్రతిభివయంలోను సమరస భావముతో ప్రవర్తించే వారని చెప్పారు. శ్రీ రంగస్థలము ఎక్కువచ్చునా అనే విషయములో వారు శ్రద్ధవహించి పండితుల అభిప్రాయాన్ని, సామాన్యజనుల అభిప్రాయాన్ని కనుగొని నిర్ణయానికి వచ్చారు. ఆయన ధర్మస్వభావము, సత్సంకల్పమువల్లనే ఆంధ్రులకు ఆంధ్ర పత్రిక లభించి చక్కని పద్ధతులపై రూపొందింది. ఆంధ్ర పత్రిక ద్వారా దేశానికి వారుచేసిన మేలు సాహిత్య రంగములో, సాంఘికరంగములో,అన్ని రంగాలలోను మరువరానిది. అట్టి మహనీయుని సంస్మరించుకొని వారి అడుగుజాడల్లో నడవటము ఆంధ్రుల కర్తవ్యము.

శ్రీ పుత్పల సత్యనారాయణాచార్య ప్రసంగిస్తూ ఆంధ్రదేశానికి పి జస్సు, కలిగించినవారు ఇరువురున్నారు. ఒకరు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు. మరొకరు ప్రకాశం పంతులుగారు. ఒకర్లు దేశాన్ని సంపన్నము చేశారు. మరొకరు పటిష్టము చేశారు. ఆంధ్రుల అదృష్టమువల్ల వీరిరువురు ఒకే కాలములో వున్నారు. ఆంధ్రులకు దిన పత్రికపెట్టి, రచయితలకు పారితోషికాలు ఇచ్చి పోషించి పత్రికా ప్రపంచానికి మార్గదర్శకులైనారు. ఈ మహనీయుని జీవితచరిత్ర పాఠ్య పుస్తకాలలో ప్రచురించి భావితరాలవారికి తెలిసేటట్లు చేయడము ప్రభుత్వధర్మం అన్నారు. అట్టి మహనీయుని సంస్మరణ ప్రతి ఆంధ్రుని విధ్యుక్తధర్మం అన్నారు.

ప్రధాన కార్యదర్శి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

నేతాజీ జాడ

నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 7: ఇప్పటికి దర్యాప్తులవలన లభ్యమైన వివరాలను బట్టి నేతాజీ సుభాష్‌చంద్రబోసు విమాన ప్రమాదంలో మరణించాడ నేభావాయంగా తేలుతున్నది" అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో శ్రీ భారద్వాకు సమాధానం చెప్పారు. నేతాజీ జాడ దర్యాప్తు చేసిన సంఘం సమర్పించిన వివరాలను పరిశీలించినమీదట ఇక యీవిషయంపై పునఃపరిశీలనలు అక్కర్లేదని తోస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

ఈ 19 వ తేదీన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 7: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జన్మదినోత్సవాన్ని యీ నెల 19 వ యిక్కడ జరపడానికి పట్టణ కాంగ్రెస్ సంఘం, యువజన కాంగ్రెస్, సిటీ కన్వీనర్స్ లేబర్ యూనియన్ కార్యకర్తల పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై, క్రిందివారితో అహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: జనాబ్ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు టి. వి. ఎస్. చలపతిరావు, (కాసనసభ్యుడు), మద్దిరాల చిట్టి, మద్దేరామకృష్ణారావు, చింతాసర్వారావు,కుంచేరు సత్యనారాయణ, గ్రంథిరఘుపాధరావు, కార్యదర్శి: శ్రీయుతులు మమ్మనేని వెంకట్రామయ్య, బయన వీరరాఘవరావు, ఎమ్. ఎ. కరీం, వాండ్రాసి పోతన్న, నిరిపురపు కోటేశ్వరరావు, కొకరపర్తి వెంకటరత్నం.

చానికి మార్గదర్శకులైనారు. ఈ మహనీయుని జీవితచరిత్ర పాఠ్య పుస్తకాలలో ప్రచురించి భావితరాలవారికి తెలిసేటట్లు చేయడము ప్రభుత్వధర్మం అన్నారు. అట్టి మహనీయుని సంస్మరణ ప్రతి ఆంధ్రుని విధ్యుక్తధర్మం అన్నారు.

ప్రధాన కార్యదర్శి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సంపూర్ణ రామేశ్వర యాత్ర

26-5-'62 న తిరుపతినుండి యాత్ర ప్రారంభము

22 రోజులు! 43 క్షేత్రములు

2 పూటల బ్రాహ్మణ భోజనముతో సహా

వివరములకు: శ్రీ సీతారాం యాత్రా స్పెషల్,
తిరుపతి, చిత్తూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ

ప్రకటన

ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలలో మెకానికల్,సివిల్, ఎలెక్ట్రికల్ విభాగాలలో అసిస్టెంటు లెక్చరర్లు, డెమాన్‌స్ట్రేటర్ల పదవులకై 1962 మే 27 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుచే నిర్ణీత యోగ్యతలు గల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉద్యోగములు:	యోగ్యతలు:
1. అసిస్టెంటు లెక్చరర్లు: 260-10-300-15-450-25/2-500. కరువుబత్తెం కూడా ఇవ్వబడుతుంది.	1. రాష్ట్రంలోని ఏదేని ఒక విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ శాఖలలో సంబంధించిన సబ్జక్టులలో డిగ్రీ లేక ఎ.బి.యం.ఇ. 2. ఇంజనీరింగు శాఖలలో సంబంధించిన సబ్జక్టులలో ప్రథమ శ్రేణిలో డిప్లొమా పొంది వుండాలి. డిప్లొమా పొందిన తరువాత సుప్రసిద్ధ సంస్థలో యూజేండ్లకు తక్కువ కాకుండా ప్రాక్టికల్ అనుభవం కూడా ఉండాలి. గమనిక: సివిఇ.ఇఇ.యంఇ.(డిసివిఇ, డిఇఇ, డిఎంఇ) సబ్జక్టులలో కంప్లీట్ డిప్లొమా పొందినవారికి యూజేండ్లకు బదులుగా రెండేండ్ల ప్రాక్టికల్ అనుభవం వుంటే చాలు.
2. ఇంజనీరింగులో డెమాన్‌స్ట్రేటర్లు: 160-10-300. కరువుబత్తెం కూడా ఇవ్వబడుతుంది.	1. సంబంధించిన సబ్జక్టులలో ప్రథమ శ్రేణిలో డిప్లొమా పొందివుండాలి. సుప్రసిద్ధ సంస్థ లేక వర్క్‌షాపులో ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవం వుండాలి.

వయస్సు: 1-7-1962 నాటికి అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాలకు మించియుండకూడదు. వెనుకబడ్డ కులాలు, షెడ్యూలు తరగతులు, నిమ్నజాతులకు చెందిన అభ్యర్థుల విషయంలో గరిష్ఠ వయఃపరిమితి 5 ఏండ్ల వరకు పొడిగించబడుతుంది.

దరఖాస్తులో యీ క్రింది వివరములు పూర్తిగా వుండాలి.

(ఎ) పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో)
(బి) 1-7-1962 నాటికి వయస్సు, జన్మించిన తేదీ
(సి) జాతి
(డి) కులం (వెనుకబడ్డ తరగతులు, షెడ్యూలు కులాలు, నిమ్న జాతులకు చెందినట్లయితే ఆ వివరం పేర్కొనాలి)
(ఇ) విద్యాయోగ్యతలు
(యఫ్) గతంలో గడించిన బోధనానుభవం
(జి) గతంలో చేసిన ఉద్యోగ వివరాలు. తీసుకొంటూవుండిన జీతం. లోగడ చేసిన ఉద్యోగాన్ని విడుచుటకు కారణాలు
(హెచ్) ఇప్పుడు ఉద్యోగంలో వున్నట్లయితే, ఆ వుద్యోగం వివరాలు
(ఐ) మాతృభాష
(జె) జన్మస్థానం, జిల్లా.

పైన పేర్కొనబడిన అంశములలో (ఇ) నుంచి (హెచ్) వరకుగల అంశములక్రింద 'ఫలాని తేదీనుంచి ఫలాని తేదీవరకు' చదివినానని, ఉద్యోగం చేసినానని, బోధనానుభవం వుందని, చదివిన లేక ఉద్యోగం చేసిన సంస్థల పేర్లు స్పష్టంగా తెలియపరచాలి. పరీక్షలో క్లాసు రావడం కానీ, ప్రత్యేకత కానీ వుంటే, ఆ విషయాన్ని కూడా పేర్కొనాలి.

5. అభ్యర్థులు తమ సొంత ఖర్చులపైన హైదరాబాదులో జరుగు ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధంగా వుండాలి. ఎన్నుకోబడిన అభ్యర్థులు స్వల్ప వ్యవధిలో ఉద్యోగంలో చేరుటకు సిద్ధంగా వుండాలి.

6. ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నవారు దరఖాస్తులు పెట్టనక్కరలేదు. ఇతర శాఖల్లో పనిచేస్తున్నవారు వారి వారి శాఖాధిపతులద్వారా దరఖాస్తులు పంపాలి.

హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)
(సం) సి. వి. డి. మూర్తి,
డైరెక్టరు, సాంకేతిక విద్యాశాఖ.

మార్కెటువరలు

హైదరాబాద్

హైదరాబాద్, మే 8: శ్రీ కోమటి కిరయ్యగుప్త, ఉప్పుపేట హైదరాబాదు.

1. నువ్వులియ్యం	81/
2. దొడ్డులియ్యం	50/
3. ఆముదాలియ్యం	56.50
4. నంబరు 19 లియ్యం	52.50
5. గొట్టలియ్యం	48/
6. నం. 24 లియ్యం	64/
7. ఎన్. కె. కే. లియ్యం	63/
8. కుసుమ లియ్యం	58/
9. కె. 12 లియ్యం	
10. దీపి శోగలు లియ్యం	
11. తెల్ల తొవ్వులు	44/
12. వాస్తి తొవ్వులు	37.50/41.
13. పచ్చ తొవ్వులు	37.50/
14. పసుపు	150/1
15. కందులు	43.50/
16. ఎర్ర కందులు	44/
17. పెసలు	48/
18. మినుములు	70/
19. అంకలు	
20. జనుములు	44/
21. ఉలవలు	26.62/
22. శెగ్గములు	44/
23. నిరి	118/2
24. చింతపండు	62/
25. ఉల్లిగడ్డ	7.50/1
26. గోధుమలు	55/
27. ఎర్రగోధుమలు	52/
28. మక్క గోధుమలు	53/54.5
29. కుమములు	49/
30 నువ్వులు	120/1
31. ఖలతి పలుకు: చివ్వవి	83
32. ఖలతి నువ్వు: పెద్దది	103/1
33. ఆముదాలు	60.50/63.
34. పత్తి గింజ



కర్నూలుజిల్లాలోని లంజబండ గ్రామంలో ఏప్రిలో 24 న ముఖ్యమంత్రి డా॥ ఎన్. సంజీవ రెడ్డి బహిరంగసభలో ఉపన్యసిస్తున్నప్పటి చిత్రం.

ఉత్తరలావోస్ లో పోరు నిలుపుదలకు బ్రిటన్-అమెరికా చర్చ

భద్రతామండలికి బహుశా ఫిర్యాదు : చైనా, వియత్ మిన్‌ల సహాయంపై లావోస్ ఆరోపణ

వాషింగ్టన్, మే 8:

ఉత్తర లావోస్‌లో యుద్ధాన్ని పరిసమాప్తి చేయడానికై బ్రిటన్, అమెరికాలు సంప్రతింపులు సాగిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ నిన్న నిక్కచ్చిగా చెప్పింది.

లావోస్ వాయవ్యరాష్ట్ర ప్రాంత రాజధాని జామ్‌థాను కమ్యూనిస్టు అధీనపు దళాలు స్వాధీనం చేసుకోవడంపై అంతర్జాతీయ యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం చేత దర్యాప్తు చేయించడం ఈ సంప్రతింపుల లక్ష్యమై వున్నట్లు అధికారులు తెలియజేశారు.

లావోస్ మితవాద పక్ష ప్రభుత్వంలో ఉపప్రధాని జనరల్ భూమి బొసవాన్ నిన్న సింగపూర్‌లో ఒక ప్రకటన చేస్తూ జామ్‌థా వామపక్ష దళాల ఆధీనం కాలేదనే తమకు సమాచారం అందినదన్నారు.

మితవాదదళాల దాడిని ప్రతిఘటించి వామపక్ష దళాలు జామ్‌థాను స్వాధీనం చేసినట్లు పథేట్ లావో రేడియో ప్రకటించినట్లు పరచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఉత్తర లావోస్‌లోని ఖాంగ్‌ఖాను ఎట్టి పోరాటంలేకుండా వశపరచుకొన్నట్లు తటస్థవర్గ దళాలు తెలియజేసినవి. మితవాదపక్షం వారికి ఆహారం కొరత ఏర్పడిందట.

పథేట్ లావోదళాలు దాడిచేయ్యగా మితవాద సైన్యాలు జామ్‌థానుంచి ఉపసంహరించుకొన్నవని, దరిమిలా ఆ పట్టణం పథేట్ లావో ఆధీనంలో వున్నదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మొన్న ఒక ప్రకటన చేశారు.

నిన్న విదేశాంగశాఖ ఇంకొక ప్రకటన చేస్తూ లావోస్ లో తిరిగి యుద్ధ విరమణ అమలు వెంటనే సాధించేందుకై వారాంతంలో బ్రిటన్ లో సంప్రతింపులు ప్రారంభించామని అని ఇంకా కొనసాగుతవని, ఇప్పుడే ఇదమిద్దమైన ఫలితాలుగురించి చెప్పజాలరని అన్నది.

మితవాద దళాల ఆధీనంలో వున్నప్పుడు జామ్‌థా చుట్టుపట్ల పోరాటం జరుగుతూనే వున్నదని, జామ్‌థా పతనం పట్ల అమెరికా కలవర పడుతున్నదని విదేశాంగశాఖ వర్గాలు తెలియజేసినవి.

1954 లో జరిగిన లావోస్ మహాసభకు బ్రిటన్, రష్యాలు సహాధ్యక్షులు. అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలో భారత్, పోలెండ్, కెనడాలకు సభ్యత్వం కలదు.

లావోస్ విదేశాంగ మంత్రి కథనం

వియన్‌తియాన్, మే 7: జామ్‌థా నుంచి తిరమి చేయబడిన లావోస్ ప్రభుత్వదళాలు పట్టణశివార్లలో సంఘటిత మౌతున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సిసౌక్ వాంగ్ వొంగ్ పేర్కొన్నారు. వియన్‌తియాన్ నే దళాలను సమూలంగా నిర్మూలించలేదని, విపరీత నష్టం లేకుండా తిరోగమించినవని తెలియజేశారు.

ఒక్క పథేట్‌లావో దళాలేఅయితే తాము ఎదిరించగలమని, వైమానికులను,

SPECIAL REDUCTION
EACH WATCH GTD. 3 YEARS.

No. C. 1961 Size 10½
15 Jewels Centre Second Chrome 55/-
15 Jewels Water Proof Radium 60/-
17 Jewels Water Proof Radium 65/-
21 Jewels Water Proof Radium 75/-
Famous Rozmer Watch
all proof 17 Jewels 150/-

No. C. 1962 Size 10½
CALENDAR Water Proof W/W 50/-
CALENDAR 21 J. Water Proof 75/-
CALENDAR 23 J. Water Proof 85/-
CALENDAR 25 J. Water Proof 100/-
FREE INDIA WATCH Co.
POST BOX No. 6705 MADRAS 7.

ట్రక్కు ప్రమాదం

పోలీసు అధికారితోసహా ముగ్గురి మృతి

కటక్, మే 7: గత వారాంతంలో పురీ, భువనేశ్వర్ జిల్లాలో కలింగరోడ్డు పరిసరంలో జరిగిన ట్రక్కు ప్రమాదంలో పోలీసు అసిస్టెంటు సబ్ ఇన్స్పెక్టరుతో సహా మొత్తం ముగ్గురు మరణించారని శనివారం పోలీసు కార్యస్థానానికి చేరిన వార్తలు తెల్పాయి.

డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగానే వున్నది. అత్యధిక వేగంతో వస్తున్న ఈ ట్రక్కు మలుపు తిరుగుతూ చిన్న కొండను ఢీకొన్నదని పోలీసులు తెల్పారు.

రిక్షాతో బస్సు ఢీ

ఒంగోలు, మే 7. ఇక్కడి రైల్వే స్టేషన్‌లోని ఏడుగుండ్లపాడు గ్రామం దగ్గర నేటి ఉదయం ఆర్. టి. సి. బస్సు రోడ్డులో ఒక ప్రక్కగా వున్న రిక్షాతో ఢీకొనడంతో రిక్షాలో కూర్చున్న వారా వాయకుడు (20) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. రోడ్డు ప్రక్కన రిక్షా వుండడము చూచి యీ యువకుడు రిక్షాలో సరదాగా కూర్చుని వున్నాడట. (స్వ. వి.)

అణ్వస్త్రపరీక్షలకు సరసనగా నౌక పంపడం చిక్కులకు దారి

శ్రీ నెహ్రూ వివరణ : ఇతరు లెవరైనా పంపిన అభ్యంతరంలేదని జవాబు

కలకత్తా, మే 7: క్రిస్టమస్ దీవులలో అమెరికా జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలకు భారత్ తన తీవ్ర నిరసనను తెలియబరిచేందుకు ఆ దీవులకు ఓడను పంపించే యత్నం ఎన్నో ఇబ్బందులతో కూడుకొని వున్నదని, ఇతర వ్యక్తు లెవరయినా పంపినట్లయితే తమకేమీ భత్యంతరం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పార్లమెంటు సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇలియాస్‌కు వ్రాసిన ఒక లేఖలో స్పష్టం చేశారు.

శ్రీ ఇలియాస్ ఇంతకు ముందు వ్రాసిన లేఖకు ప్రధానమంత్రి ఈ విధంగా జవాబు వ్రాశారు.

"శ్రీ మహమ్మద్ ఇలియాస్‌కు, మే 2 వ తేదీన మీరు వ్రాసిన లేఖకు కృతజ్ఞుణ్ణి. ఓడను ఏర్పాటుచేసే విషయంలో ప్రజలకు విరోధిచ్చిన హామీకి మీకు నా ధన్యవాదాలు.

క్రిస్టమస్ దీవులకు ఓడను పంపడం ఎన్నో కష్టాలతో కూడుకొని వున్న పని. ఈ విషయంలో ప్రభుత్వం అటువంటి చర్య తీసుకోదని మీకు నేను స్పష్టం చేస్తున్నాను, ఒకవేళ ప్రయివేటు వ్యక్తు లెవరయినా అటువంటి యత్నానికి పూనుకుంటే మేము జోక్యం కలిగించుకోము కాని అటువంటిదేమీ జరగనున్నట్లు నాకింతవరకు తెలియగా లేదు."

ఇట్లు మీ విధేయుడు,
(స్వ) జవహర్‌లాల్ నెహ్రూ.

శ్రీ ఇలియాస్ ఇంతకు ముందు ప్రధాన మంత్రికి వ్రాసినలేఖలో ఇట్లా తెలియచేశారు: శ్రీ "రస్సెల్ నూతనను ఆచరణలో పెట్టడానికి మీకు కల ఇబ్బందులను నేను గమనించాను. అయినప్పటికీకూడా శాంతి కాముకులయిన వందలాది యువకులతో మనము ఒక ఓడను పంపడం భావ్యమని నాకు తోస్తోంది, మీ గుర్తునకు అవధికార పూర్వకమయిన సహాయం లేనిపక్షాన, మన శాంతియుత విధానాలను, నిరాయుధీకరణ ఉద్దేశ్యాలను తుచ తప్పకుండా అనుసరించే యువకులు ఎంతో మంది మనదేశంలో వున్నారు. ఓడను పంపడానికి ప్రభుత్వాలకు కూడా వెనుకకుండా ధైర్యంగా నిలబడే యువకులు ఎందరో వున్నారు. ప్రాణనష్టమనేది జరుగదని మీకు నేను హామీఇస్తున్నాను.

యుద్ధాలను రెచ్చగొట్టే పట్టణాలను తుదముట్టించడానికి, ప్రపంచంలో శాంతి స్థాపనకు ప్రాణత్యాగానికయినా సిద్ధపడే యువకులు మనకున్నారు."

కలకత్తాలో జరిగిన పశ్చిమ బెంగాల్ శాంతిమండలి సమావేశంలో ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర మంత్రి శ్రీ రతన్‌లాల్ తోషనీవాల్ కూడా ఈ విధంగా తీర్మానం చేశారు.

కేంద్రప్రభుత్వ పన్నులవిధానం సోషలిజానికి తగ్గట్టులేదు

లోక్‌సభలో అన్నిపక్షాల నిశిత విమర్శ: రాబడి అభివృద్ధికి గోపాలన్ సూచనలు

న్యూఢిల్లీ, మే 7: లోక్‌సభలో నేడు బడ్జెట్టుమీద చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్ష సభ్యులు కొందరు కాంగ్రెసు సభ్యులుకూడా ప్రభుత్వ పన్నుల విధానాన్ని నిశితంగా విమర్శించారు. ఈ విధానం కాంగ్రెసు లక్ష్యమైన ప్రజాస్వామ్య గమ్యాన్ని చూడలేదని పలువురు సభ్యులు హెచ్చరించారు. కాంగ్రెసు సభ్యులైన శ్రీ అన్వార్ హుస్సానీ మాట్లాడుతూ బడ్జెట్టులోని ప్రతిపాదనలు చూసితాను పూర్తిగా నిరాశపొందానన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్దేశం సామ్యవాదం కలిపివున్నా ఆయన ఉనికి మితవాదుల హస్తగతంలో వున్నదనీ యిదే విధానం అమలులో వున్నంతకాలం దేశానికి గడ్డుకాలం తప్పదనీ ఆయన అన్నారు. పైగా చాలామంది మంత్రులకు సామ్యవాదంలో విశ్వాసమే లేదు అని కూడా ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడైన శ్రీ వి. కె. గోపాలన్, పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ తీరువురూ ఖర్చు పన్నుకు తొలగించినందుకు మామూలు పౌరునిపై మరింత పన్నుల భారాన్ని నిర్దాక్షిణ్యంగా వేసినందుకు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

శ్రీ గోపాలన్ తన విమర్శలో యిలా అన్నారు: గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలను చూస్తూవుంటే అది తాను అభిలషిస్తున్న సోషలిజ లక్ష్యాన్ని పొందలేదు. అందుకు ప్రజలభాగస్వామ్యం వుండాలి. బ్యాంకింగు వాణిజ్యం, గనులు మొదలైనవి గతి తార్కిక అధ్వర్యంలో వున్నాయి. వీటికి తోడు విదేశి పెట్టుబడులకు యిచ్చే అవకాశాలు, ఎక్కువగా వున్నాయి. గత రెండు ప్రణాళికల కాలంలోనూ ఆర్థికాభివృద్ధి చాలా మందంగా వున్నది. ఇంగా యిది సాగితే యిది రెట్టింపు అవడానికి మరో అర్ధశతాబ్దం పడుతుంది. కంపెనీలకు లాభం పెరుగుతున్న కొద్దీ కార్మికులకూ, రైతులకు వేతనాలు జరగడంలేదు. పారిశ్రామికమైన ఉత్పత్తి పెరిగినా, నిరుద్యోగ సమస్య అలాగే వున్నది."

శ్రీ గోపాలన్ ఆర్థికమంత్రికి తాను కొన్ని సూచనలు చేస్తానని వాటిని పరిశీలించవలసిందని కోరారు. ఆ సూచనలు యివి: (1) బ్యాంకులను వాణిజ్యాన్ని, గనులు భారీ పరిశ్రమలు మున్నగునవన్నీ జాతీయం చేయాలి. (2) విదేశి పెట్టుబడిదారుల హస్తగతం అదుపుచేసి, వారు పొందే లాభాలను ఎగుమతి చేయకుండా నిలుపు చేయడం (3) సంపన్నులపై పన్నులు వేయాలి. ముఖ్యంగా కార్పొరేషను పన్ను ఎక్కువ వసూలు చేయాలి. వారిపై ప్రత్యేక పన్నులను వేయాలి ఎగవేసే వారిపై కఠినమైన చర్యలను తీసుకోవాలి. (4) పన్నులను వసూలు చేసే ప్రక్రియలను పటిష్టంగా చేయాలి. (5) పరిపాలనా వ్యవస్థలో గుణాత్మక మార్పులను తీసుకురావాలి. (6) అవినీతిని అక్రమాలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. అవినీతిని పారద్రోలాలి. అవ్వడుకొని పోవలిసిందే రాదు."

మహారాణి గాయత్రీదేవి (స్వతంత్ర) మాట్లాడుతూ "ఆర్థికమంత్రి ధరలను పెంచడానికి పన్నులను వేస్తానని బెదిరించినా యిచ్చారుగాని తిరిగి నిర్మాణంగా యీ బడ్జెట్టువల్ల మధ్య తరగతి దిగువతరగతి ప్రజలు చితికిపోతారని, వైదేశిక అవసరపడుతున్నవి అవసరపడుతున్నవి, పంచదార, వస్త్రములు సిగరెట్లు మున్నగునవాటి ధరలు పెరిగిపోతాయని" విమర్శించారు.

మధ్యప్రదేశ్ పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని సంస్థల అధికారుల చేతిలో దేశ సంపదభాగ్యం చిక్కుకుపోతే పరిస్థితి రాకూడదని హెచ్చరించారు. పరిశ్రమలలో చిత్తశుద్ధి పొదుపు అవసరమైన యీ తరుణంలో కొన్ని రాష్ట్రాలలో మంత్రులపంట విపరీతంగా వుంది. ఆంధ్రాలా దొంగలముఠా అంత మందిమంత్రులున్నారు ఓ రాష్ట్రంలో. కేంద్రంలో చూడబోతే పేరుదక్షిణ్యమంత్రి మందికి పిరిపంఖ్య పెరిగేవున్నది. యిది యిలావుండగా దేశపనుస్యలకు ప్రభుత్వ ద్రవ్యోల్బణం లేదా ద్రవ్య స్థంభనం అనేమార్గాలు విడా మరో మార్గాంతరం చూడలేకుండాపోతున్నది. అని శ్రీ కామత్ అన్నారు. శ్రీ రామ వాధన్ చెట్టియార్ (మద్రాస్) బడ్జెట్టును ప్రశంసిస్తూ మాట్లాడారు. ధరల పెరుగుదలను పరిశీలించే ఒక విభాగాన్ని ప్రణాళికా సంఘంలో ఏర్పరచాలని ఆయన కోరారు.

కొంతమంది సభ్యులు బడ్జెట్టును బలపరుస్తూ ప్రసంగించిన తరువాత సభ రేపటికి వాయిదా పడ్డది.

"ప్రజల ఆదాయం పెరిగింది; కొత్తపన్నులు వేసేతప్పులేదు"

ఆర్థికమంత్రివాదం : 45 కోట్ల సేకరణకు కాంగ్రెస్‌వారి సహకారానికై విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: మూడవ ప్రణాళికలో మిగిలివున్న రెండు సంవత్సరాలలోనూ రాష్ట్రములో అదనపు పన్నులద్వారాను, తిరిగి తిరిగి మార్కులద్వారాను కనీసము రు 45 కోట్లు సేకరించుకొనవలసివుందనీ, ఈ విషయంలో కాంగ్రెసు శాసనసభ్యులు సంపూర్ణ సహకారాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలనీ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న విజ్ఞప్తి చేశారు.

నిన్న సాయంత్రము శాసనసభా కాంగ్రెసుపక్ష సర్వసభ్యుల సమావేశము ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతను గాంధీ భవనములో జరిగింది.

ఆ సమావేశములో ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి ప్రణాళికా పథకాలను అమలు జరిపి రాష్ట్రము గణనీయమైన అభివృద్ధి సాధించాలి అంటే రాష్ట్ర ఆర్థిక స్థోమతను పెంపొందించవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. గత అయిదేళ్లుగా ఏవో కొన్ని పెన్నుల విధింపు మినహా రాష్ట్రములో కొత్త పన్నులేమీ విధించలేదన్న విషయాన్ని ఆర్థికమంత్రి సభ్యులదృష్టికి తీసుకొచ్చారు.

పరిస్థితిని పరిశీలించుకున్నప్పుడు, రాష్ట్రములోను, దేశములోను సంపద ఆదాయం పెరిగినదనుట నిర్వివాదాంశమని ఆర్థికమంత్రి చెప్పారు. అందువల్ల ప్రజలు కొత్త పన్నులు భరించక తప్పదని ఇందుకు అవసరమైన వాతావరణాన్ని రాష్ట్రములో కలిగించవలసిన బాధ్యత ముఖ్యముగా కాంగ్రెసు శాసనసభ్యులపై వున్నదనీ, శ్రీ బ్రహ్మానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రారంభములో శ్రీ ముదిగొండ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరుగెత్తించుతున్న సమస్యలను పరిశీలించారు. అయినప్పటికీ రాష్ట్ర ఆర్థికాన్ని పెంపొందించుకొనవలసిన ఆవశ్యకతను చెప్పారు.

అనేమ్మట మాట్లాడుతూ పాలిత వర్గములలో పలువురు సభ్యులు కొత్త పన్నులు వేసినప్పుడల్లా ఎక్కువ భారము గ్రామీణులపై పడుతున్నదనే విషయాన్ని పెల్లడించారు. భూమి శిస్తు పెంచడాన్ని వారు తీవ్రముగా వ్యతిరేకించారు. ఇల్లు కొనిచిన వారిలో కృష్ణా జిల్లా బహదూర్, కంగల ఓబుల్‌రెడ్డి, బాగారెడ్డి ప్రభృతులు వున్నారు.

మరికొంతమంది సభ్యులు ఆంధ్ర ప్రాంతములో మద్యనిషేధము ఫలితమైంది గనుక దానిని రద్దు చేయాలనీ మాట్లాడారట. అట్లా చేస్తే ప్రజలపై పన్ను మోపవలసిన అగత్యము వుండదని వీరు వాదించారట.

దర్శకుడు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి 'మద్యనిషేధము కాంగ్రెసు విధానమనీ, ఈ విషయంలో ఏమి చేయాలన్నా కేంద్రములో చెప్పినట్లు సంప్రదించి చేయవలసి వుంటుందనీ అన్నారు. ఏదైనా ఆర్థిక స్థోమతను పెంపొందించవలసి వున్నదని సమక్ష కొత్తపన్నుల వేయాలని అయన వుద్ఘాటించారు. బడ్జెటు సమావేశము జూన్ 15 వ ప్రారంభమైనదా దాన్ని ఒకటిన్నరమాసాలపాటు వుంటుందని శ్రీ సంజీవరెడ్డి సభ్యులకు చెప్పారు. సభ్యులు చేసిన సలహా సూచనలను పరిశీలించి పన్నుల భారములను ప్రజలు ఎక్కువ కష్టపడకుండా ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

'భాక్సార్' ఉద్యమ సభ్యుల అరెస్టు

నాయకునితో సహా 8 మంది నిర్బంధం

రావల్పిండి, మే 7: నిషేధం లో వున్న 'భాక్సార్' ఉద్యమ సభ్యులయిన ఎనుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిసింది.

మరి నాయకుడు శ్రీ అల్లా నుమా రికి నిన్న లాహోర్ లో అరెస్టు చేశారు.

శ్రీ చింతక్రింద సూర్యనారాయణమూర్తి మృతి

విజయవాడ, మే 7: సుప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ చింతక్రింద సూర్యనారాయణమూర్తి ఈనెల 6 వ తేదీన కాలధర్మం చెందారు. దతి పుత్రుడు 8 మనుమరాండ్రు వున్నారు. (ఆ. ప్ర.)

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి!
క్వింక్ బ్లాక్ కే పార్కర్-X ను గమనించండి పార్కర్ పెన్ పై ఉత్తమము. అపాయము.
చెలపార్క్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి

యు. ఎస్. ఎస్. ఆర్. ప్రభుత్వము
స్కాలర్ షిప్పులు 1962-63

పోలియట్ యూనివర్సిటీలో టెక్నికల్ సబ్జెక్టులు, ప్లానింగ్ అండ్ ఎడ్యుకేషన్, సైకాలజీ, హిస్టరీ, పొలిటికల్ సైన్సెస్, సైన్సెస్, పోలియట్ సోషల్ అండ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ అను విషయాలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం మరి పరిశోధన కొనసాగించడానికి యు. ఎస్. ఎస్. ఆర్. ప్రభుత్వమువారిచే తొమ్మిది స్కాలర్ షిప్పులు ఇవ్వడానికిగాను దరఖాస్తులు కోరబడుతున్నవి.

కాల పరిమితి : రెండేళ్ల సంవత్సరాలు.

స్కాలర్ షిప్పుల విలువ: (ఎ) అభ్యర్థి పొందిన ఎంపిక నెం 1 & 100 న్యూ రూబుల్సు (ఇంచుమించు రూ. 526), (బి) ట్యూషన్ ఫీజు ఉండదు, (సి) ఉచిత వైద్య సౌకర్యాలు. (డి) పుస్తకాలు, ఇతర సాధనాలు కొనుక్కోడానికి సరిపడా 80 న్యూ రూబుల్స్ (సుమారు రూ. 421) వరకూ ఎలవెన్స్, (ఇ) సెలవులను యు. ఎస్. ఎస్. ఆర్. లో గడపవలసివచ్చినయెడల ఆరోగ్య కేంద్రాలలోను, విశ్రాంతి భవనాలలోను తేరడానికి, ఆ ప్రదేశానికి వెళ్లి, రావడానికి ఆయే ఖర్చుతో కలుపుకొని 150 న్యూ రూబుల్స్ (దాదాపు రూ. 789) వరకూ భరించబడుతుంది, (ఎఫ్) దుస్తులకు అలవెన్సు క్రింద 300 న్యూ రూబుల్సు (ఇంచుమించు రూ. 1579) వరకు (జి) యు. ఎస్. ఎస్. ఆర్. నుండి ఇండియాకు టూరిస్ట్/సెకండ్‌క్లాస్ టికెట్ ప్రయాణం.

స్కాలర్ షిప్పులు పొందడానికి అర్హత: అభ్యర్థులు (1) విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలోనూ, వాటితో సమానమైన ఉన్నతవిద్యను గరిష్ఠ వంస్థలో అధ్యాపకులుగా పని చేస్తూ కాని, లేక పరిగణించబడిన పరిశోధనాసంస్థలలో పరిశోధనచేస్తూ కాని ఉండాలి (2) వారు ఎవరి దగ్గర పనిచేస్తూన్నారో వారు అభ్యర్థిని ఈ స్కాలర్‌షిప్పుకు సిఫార్సు చేయాలి.

ప్లానింగ్ అండ్ ఎడ్యుకేషన్ మరియు పొలిటికల్ సైన్సెస్ కొరకు అధ్యాపకులు కానివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును.

వయోపరిమితి : 1962 సెప్టెంబరు 1 వ తేదీ నాటికి 35 సంవత్సరాలు.

విద్యార్హతలు: (i) ఆయాశాఖలో ఉన్నతశ్రేణికి చెందిన మాస్టర్సు డిగ్రీని పొంది ఉండాలి. (ii) కనీసం రెండు సంవత్సరాలు అధ్యాపకులుగా, ఆ శాఖలో ప్రత్యక్షానుభవము, పరిశోధనలో అనుభవము గలిగి ఉండాలి.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ : 1962 జూన్ 20

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు ఈ క్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చును

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ (స్కాలర్ షిప్స్ డివిజన్ సెక్షన్ ఎస్‌సిహెచ్.1) రూమ్ నం. 21, 'I' బ్లాక్, సెంట్రల్ సెక్రటేరియట్, న్యూఢిల్లీ.

DA 62/89

కావలెను
ప్రతి రాష్ట్రమునందు
అమ్మకము ఏజెంట్లు....

ఉత్తర ఇండియాలోని ప్రముఖ మాన్యుఫాక్చరర్ల యంత్రపరికరములకు ఇండియాఅంతటా, కావలెను. దిట్టమైన ఆర్థికస్థోమత, చక్కని సేల్సు ఆర్గనైజేషన్ కలిగియుంటూ, పై యంత్రపరికరముల అమ్మకము నందు ఆసక్తిగలవారు మాత్రమే తమ పూర్తి వివరములతో బాక్సు నం: 1196, ఆంధ్రపత్రిక, మద్రాసు—1. కు వెంటనే వ్రాయగోరడమైనది.



ప్రగతి పథకము
ఎస్.ఎస్.సి.సి యొక్క 'స్టెర్లైట్' వైద్య మరియు కేబిల్స్ దేశమంతటా విద్యుత్తును సామర్థ్యముగా, నిరపాయముగా, మోసుకొని పోవుట ద్వారా ఉన్నతమైన జీవనము సాధ్యము చేస్తాయి.
ప్రభుత్వపు నియమములకు అనుగుణ్యముగా అల్యూమినియం కండక్టర్లతో కేబిల్స్ మరియు వైర్లు సైజు 7/.044 (.01 చదరంగా) యింకా పెద్ద సైజులలో యిప్పుడు తయారుచేయబడుతున్నాయి. మార్చుచేయబడిన ప్రైస్ లిస్టు కావాలని వ్రాయండి.
ISI: 434
షెమ్‌షెర్ స్టెర్లింగ్ కేబిల్ కార్పొరేషన్ లి. బొంబాయి 1.
ఏకైక పంపిణీదారులు: కాంతా బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్.
వాస్వాని చేంబర్స్, దీపాషా వాడ్, వర్క్స్‌గేట్, బొంబాయి 1.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు కాంతా బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్.
తగిరి నంబర్ మానేజరు — పన్నీ మోగ
3వ అంతస్తు, 35, బజార్ రోడ్, సాంతాక్రూజ్-2. | దేవనాథబాబు, హైదరాబాద్-4. (దక్కన్)

పంజాగుట్ట మిగుల అన్వేషణలు, బ్లాక్ మార్కెట్ మంత్రి అరెస్టులు, మిగతాలకు సంబంధించిన అంశాలు శాఖాధిపతుల సమావేశానికి హైదరాబాద్‌లో ప్రణాళిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ఈనెల 5 వ తేదీ ప్రారంభోత్సవం చేశారు.



ఓరియంట్
కండెన్స్డ్ మిల్క్ పూర్తి మీగడగలది తయ్యారైనది
రోగము అన్నమాటలేకుండాచేయండి సరైన మరియు పుష్టికరమైన ఆహారముతో ఆరోగ్యమే మహాభాగ్యము పాటించండి. ఓరియంట్ కండెన్స్డ్ మిల్క్ అందరూ కొనుటకు అన్ని అవసరములకు అనుకూలమైన
CONDENSED MILK ORIENT
COW BRAND SWEETENED
మేనేజింగ్ డైరెక్టరు
రోజ్ డెయిరీ ఫార్మ్
బ్యాంగ్లూరు
ఏజంట్లు: మెసర్సు మల్లువల్లి గోపాలకృష్ణమూర్తి & కో. బందరు.

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామసంవత్సరం వైశాఖ శు॥ షష్ఠి బుధవారం

1962 సం॥ మే 9 బుధవారం బహుళ షష్ఠి రా. 3-37; పునర్వసు సా. 7-39; సర్వం ఉ. 7-1 ల 8-42 తు॥; వర్జ్యం తె. 4-19 ల తు॥ సప్తమి మే 10 గురువారం శుక్ల సప్తమి తె. 5-13; పుష్యమి రా. 9-38; శేషవర్జ్యం 6-3 ల.

ఆంధ్రపత్రిక

ఉదుటేయది యుదరించిన
శకవర యత్రియము తన మనంబున కగు దా
శరథుంతు పని పేయుటనిని
శకాతుణము శకమధర్మపతకముం శెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామసంవత్సరం వైశాఖ శు॥ షష్ఠి బుధవారం

ఉపరాష్ట్రపతి

డా॥ జకీర్ హుస్సేన్ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నిక అయినారు. డా॥ రాధాకృష్ణన్ ఇంతవరకు వహించిన ఈ పదవిని వచ్చే ఐదు సంవత్సరాల పాటు ఈయన వహిస్తారు.

ఇప్పుడు డా॥ హుస్సేన్ దేశసేవను గురించి, రాజకీయ రంగంలోను, విద్యారంగంలోను ఆయన సాధించిన ఘన కార్యాలను గురించి ఏమీ చెప్పనవసరం లేదు. ఆయన జగమెరిగిన వ్యక్తి.

ఈ ఎన్నికలో ఒక విశేషం వుంది. భారత దేశం మత నిచ్చెగాని, లేక ఆధిక సంఖ్యాక వర్గ అహంకారంకల దేశంకాని కాదని చెప్పడానికి ఇప్పుడు జరిగిన ఈ ఎన్నికకన్నా, వేరే మంచి ఉదాహరణంలేదు.

ప్రపంచంలో పెద్దగా ప్రజాస్వామ్య దేశాలము అని చెప్పే సంఖ్యాకవర్గానికి చెందిన వారు తప్ప, అల్పసంఖ్యాకవర్గాలకు చెందినవారు ఇట్టి పదవులకు ఎన్నిక కావడమే అసాధ్యమైనట్లుగా కన్పిస్తున్నది. అంతేగాక, కొన్ని కొన్ని దేశాలలో అల్పసంఖ్యాకవర్గాలవారికి, ప్రభుత్వంలో ఏ విధమైన ప్రాతినిధ్యం కూడా లేకుండా వుండటం గమనించదగివుంది. భారత ప్రజాస్వామ్యం ఇందుకు పూర్తిగా విరుద్ధంగా పనిచేస్తున్నది. అల్పసంఖ్యాకులకు మంత్రివర్గాలలో, శాసనసభలలో, పార్లమెంటులో తగు ప్రాతినిధ్యాన్ని కల్పించడమేగాక, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి వంటి పదవులకు కూడా వారిని ఎన్నుకోడానికి ఎటువంటి సంకోచాన్ని చూపించడం లేదు. అనగా భారత ప్రజాస్వామ్యం కొన్ని ఇతర దేశాలలోని ప్రజాస్వామ్యం వలె కుంటితం కాదు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి డా॥ జకీర్ హుస్సేన్ ఎన్నిక ఈ రకమైన ప్రజాస్వామ్య ధర్మాచరణమునకు ప్రబలమైన తార్కాణం.

ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా గమనించాలి. రాష్ట్రపతి దేశంలో లేనప్పుడు, సస్థిగా వున్నప్పుడు ఉపరాష్ట్రపతే, రాష్ట్రపతి పదవిని నిర్వహించవలసి వుంటుంది. అందుచేత ఉపరాష్ట్రపతిఅనగా, రాష్ట్రపతి పదవిని నిర్వహించడానికికూడా సమర్థుడనే అర్థం. అట్టిసమర్థుడు గనుకనే, డా॥ హుస్సేన్ ను ఈపదవికి దేశం ఎన్నుకొన్నది. ఆయనకు ఎన్నికలో వచ్చిన ఓట్లు, దేశం ఆయనయందు వుంచిన విశ్వాసానికి గుర్తు.

డా॥ హుస్సేన్ ఇంతవరకు ఏపదవిని చేపట్టినా దానిని ఒక రకం వేలు పెట్టి చూపడానికి వీలులేకుండా నిర్వహించుకుంటూ వచ్చారు. ఉపాధ్యాయులుగావున్నప్పుడేమి, జామియా మిలియా అధ్యక్షుడుగా వున్నప్పుడేమి, అలిఘర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా పనిచేసినప్పుడేమి, బీహార్ గవర్నరుగా పదవిలో వున్నప్పుడేమి, ఆయన సర్వసమర్థంగా పనిచేశారు. ఇప్పుడు ఈ పదవిని కూడా అంతటి సమర్థతతోను నిర్వహించగల రనడంలో అనుమానం ఏమీలేదు. ఇంతవరకు రాజ్యసభకు అధ్యక్షులుగా మహా విద్యావేత్త అయిన డా॥ రాధాకృష్ణన్ పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు డా॥ హుస్సేన్ ఆ పదవిలోకి రావడంవలన, డా॥ రాధాకృష్ణన్ అక్కడనుండి విరమించినలోటు ఏ మాత్రమున్నూ కన్పించదని, డా॥ రాధాకృష్ణన్ వలెనే సర్వపక్షముల యందు సమదృష్టితోనే డా॥ హుస్సేన్ కూడా వ్యవహరించగలరని ఆశిస్తున్నాము.

ప్రభుత్వోద్యోగులలో కమ్యూనిస్టుల ప్రవేశం

రాష్ట్రాలకు ఆదేశాల ప్రసక్తి; శ్రీ శాస్త్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 7: కమ్యూనిస్టులకు, వారి అభిమానులకు ఉద్యోగాలలో స్థానమివ్వరాదని ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు ఎట్టి ఆదేశాలు పంపలేదని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

శ్రీ ఎమ్. ఎస్. గోవిందన్ నాయర్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఒక వ్యక్తిని ఉద్యోగానికి నియమించేముందు అతని ప్రవర్తనను, పుట్టుపూర్వోత్తరాలను పరిశీలించి ఆ నియామకానికి అతడు అర్హుడవునో కాదో తేల్చవలసిన బాధ్యత ఆయా అధికారులదని చెప్పారు. కేవలం రాజకీయభావాలు కలిగివున్నాడనే నెపంతో ఒకవ్యక్తిని ఉద్యోగంలో చేర్చుకోకపోవడం జరుగకపోయినప్పటికీ, నియమించిన మాత్రం నియమించడం జరుగదని శాస్త్రి స్పష్టీకరించారు.

ప్రభుత్వోద్యోగంలో చేరిన తరువాత నిబంధనలద్వారా ఏదయినా రాజకీయపార్టీతో సంబంధం పెట్టుకోవడంగాని, ఇతరత్రా అటువంటి భావాలను కలిగివుండడంగాని నిషేధింపబడినవాయని, అటువంటి కేదయినా జరిగినట్లు ప్రభుత్వానికి తెలిసినట్లయితే, ఆ ఉద్యోగిపై తీసుకోవలసిన చర్యలు తీసుకోవడానికి దత్యాపు జరుపుతుందని వెల్లడించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఎన్నిక చేసిన అభ్యర్థులకు వారి బంధువులు కమ్యూనిస్టు అభిమానులనే కారణంతో ఉద్యోగాలను నిరాకరించడం జరిగిందా అని శ్రీ బాయారి ప్రశ్నించారు.

అందుకు శ్రీ దాతార్ అటువంటి దేమీ జరిగియుండలేదని, సమాధానమిచ్చారు.

బదరీనాథ్ దేవాలయం

వేదోక్తంగా దర్శనాలు ప్రారంభం

డెహ్రాడూన్, మే 7: ఈ ఏడాది యాత్రికుల దర్శనార్థమై బదరీనాథ్ దేవాలయము నిన్న వేదోక్తపుణ్యాహంగా తిరిగి తెరువబడినది. 10,500 అడుగుల ఎత్తున హిమాలయాలలోవున్న బదరీనాథ్ పట్టణప్రాంతము యింకా మంచుమయంగావుంది. యిప్పుడిప్పుడే క్రమంగా యాత్రా సీజన్‌లను అనుకూలంగా నుంచు మబ్బులు విడిపోతున్నవి. ఇంతవరకు దాదాపు 8 వేలమంది యాత్రికులు ఋషీకేశ్ నుండి బదరీనాథ్‌కు ప్రయాణమై వెళ్ళారు. హరద్వార్ ప్రయాగ నుండి బదరీనాథ్‌కు యాత్రికులను చేరవేసేందుకు ఎలాంటి రవాణాసౌకర్యాలు లేవని కేదారనాథ్ నుండి తిరిగి వచ్చిన 400 మంది యాత్రికులు చెప్పారు.

బస్సులు, లారీలు, టాక్సీలు చాలావరకు, ఉత్తరఖండ్‌లోని కీలక ప్రాంతంలో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థలకు అవసరవస్తువుల రవాణా చేయుట పనియోగించబడుతున్నందున యాత్రికులకు బస్సుల కొరత ఏర్పడిందని డెహ్రీ కార్ల్ మోటార్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధి చెప్పారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖాధికారులు రవాణా అవరోధాలు ఏమైనావుంటే వాటిని తొలగించే నిమిత్తము బదరీనాథ్ రూట్‌లో పర్యటిస్తున్నారు.

హిమాలయాలలోని దేవాలయాలన్నీ గత సోమవారంనాడు తెరువబడినవి.

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన విద్యావేత్త

డా॥ జకీర్ హుస్సేన్

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్థానే భారత ఉపరాష్ట్రపతి పదవికి డా. జకీర్ హుస్సేన్ ఎన్నికకావడంతో ఉదాత్తమైన అధ్యాపక వృత్తికి మహత్తర గౌరవం లభించింది. డా. రాధాకృష్ణన్‌లాగానే డా. జకీర్ హుస్సేన్ యిదా అధ్యాపకుడుగానే ఉంటూ వచ్చారు. వీరిలో ఒకరికి ఒకరు తీసిపోకుండా దేశంయొక్క విద్యాభివృద్ధికి ఎనలేని సేవ చేశారు.

డా. రాధాకృష్ణన్ తూర్పు డా. జకీర్ హుస్సేన్ కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే జన్మించారు. వీరి జననం 1897 లో హైదరాబాదులో. డా. హుస్సేన్ పఠాన్ వంశీయులు. వీరి కుటుంబము ఉత్తర ప్రదేశ్‌లోని ఫరూఖాబాదు జిల్లాలో కాయిమ్‌గంజ్ లో స్థిరపడిపోయింది. పైనికజీవనమే వృత్తిగాగల యీ కుటుంబంలో ఫిదాహుస్సేన్‌ఖాన్ గొప్ప మేధావంతుడూ, పెద్దమనిషీ కూడా. అతను హైదరాబాదుకు వచ్చి న్యాయవాదిగా ప్రసిద్ధికెక్కారు. కాని కొద్ది వయస్సులోనే 39 వ ఏట మరణించారు. తండ్రి చనిపోయేనాటికి జకీర్ హుస్సేన్‌కు పదేళ్లున్నాయి. ఆ తరువాత కొద్ది కాలానికి తల్లి కూడా చనిపోయింది. కంటిపాపగా పర్యవంగా పెరుగుతున్న 'ఖాన్' విరుదు జామున్ని వాడుకోవటం ఆయనకు అవలే తెలియదు.

అటుపిమ్మట పిరికుటుంబం ఫరూఖాబాద్ చేరుకుంది. జకీర్ హుస్సేన్ అక్కడ ఎటావా ముస్లిం హైస్కూల్‌లోను, తరువాత అలీఘర్‌లోని ఎం.ఎ.ఓ. కాలేజీలోను విద్యాభ్యాసంచేశారు. 1920 లో పట్టభద్రులైన తరువాత వీరు తమ విశ్వవిద్యాలయంలోనే అధ్యాపకులుగా చేరారు.

గాంధీమహాత్ముని పిలుపు

కాని తరువాత కొద్ది కాలానికి ఆయన ఒక క్లిష్ట సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది. గాంధీ మహాత్ముడు అసహాయోద్యమాన్ని ప్రారంభించిన రోజులవి. జాతీయోద్యమముపట్ల సానుభూతిగల జకీర్ హుస్సేన్ తమ పదవిని అంటిపెట్టుకొని ఉండటమా లేదా విశ్వవిద్యాలయాన్ని విడిచిపెట్టి జాతీయ ఆశయాలకు జామియా మిల్లియాలో చేరడమా అనే విషయాన్ని ఆయన నిర్ణయించుకోవలసి వచ్చింది. ఇందులో ఒక నిర్ణయానికి రావటానికి ఆయనకు ఎంతో సేపు పట్టలేదు. వెంటనే జామియా మిల్లియాలో చేరారు. అలీఘర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియామకం 1948 సంవత్సరంలో డా. జకీర్ హుస్సేన్ అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా నియమితులయినారు. దేశంలో గొప్పవిద్వేషం పెచ్చుకుని వాతావరణం అత్యంత ప్రమాద భరితంగా తయారయిన అప్పటి పరిస్థితుల్లో డా. జకీర్ హుస్సేన్ నాయకత్వం నిజముగా ప్రశంసించి దగినది. అప్పట్లో రాధాకృష్ణ అధ్యక్షులుగా వున్న విశ్వవిద్యాలయ సంఘంలోను, ప్రపంచ విశ్వవిద్యాలయ సంఘంలోను కూడా ఆయన సభ్యుడుగా పనిచేశారు. సమితి విద్యా సాంస్కృతిక సంస్థ కార్యవర్గంలో భారత ప్రతినిధిగాగూడా నియమింపబడ్డారు.

డా. జకీర్ హుస్సేన్ రాజ్యాంగ పరిషత్సభ్యుడు. 1949 లో రాజ్యసభకు నియుక్తులై 1956 వరకు అందులో సభ్యులుగా ఉన్నారు. పిమ్మట బీహార్ గవర్నరు అయినారు. 1952 లో ప్రెస్ కమిషన్ సభ్యులుగా ఉన్నప్పుడు పత్రికలు, పత్రికలవారు ఎదుర్కొంటున్న వివిధసమస్యలపట్ల సానుభూతి వ్యక్తం చేసి వున్నారు.

"దేశానికి సేవచేసున్న వారందరిలోను ఉపాధ్యాయుడే మిన్న అని నేను భావిస్తాను" అని ఒక సందర్భంలో ఆయన చెప్పారు. "నేను నిర్వహించిన పదవులన్నిటిలోను ఉపాధ్యాయ పదవే-ఉత్కృష్టమైనదని నేను భావిస్తాను. పదవీ విరమణ తరువాత తిరిగి కాశ్మీరు గదికే పోతాను" అని ఆయన అంటారు.

రచనలు

డా॥ జాకీర్ హుస్సేన్ రచనలు స్వతంత్రము, పరతంత్రము చేయబడ్డాయి. ఆయన శైలి భావోత్కటి ఉంటుంది. విద్య, ఆర్థిక శాస్త్రాలపై ఆయన చేసిన రచనలన్నీ గొప్పఖ్యాతి నార్జించాయి.

సిమెంట్ ఉత్పత్తి అభివృద్ధికి కొత్త ఫ్యాక్టరీల ఏర్పాటు

రాజ్యసభలో పరిశ్రమల మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 7: దేశంలో సిమెంటు ఫ్యాక్టరీల ఉత్పత్తి పొటవాన్ని విస్తృతపరచి క్రొత్తి ఉత్పత్తి యూనిట్లను నెలకొల్పడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ దేవకీనందన్ నారాయణన్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రస్తుతం దేశంలో అందుబాటయే సిమెంటు అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని, అందుచేతనే వాడకందారులు ఎక్కువ కష్టనష్టాలకు లోనవలసి వస్తోందని తెలియచెప్పారు.

సిమెంటు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరాచేసే సిమెంటు బ్లాక్ మార్కెట్లలో విరివిగా అమ్మబడుతోందని అనేకమంది సభ్యులు పేర్కొన్నారు. ఇటి ప్రకటన అన్నిటికీ సమాధానం చేదేగా, అంగీకరించడానికి వీలులేనిదిగా వున్నదని, అయితే సిమెంటు బ్లాక్ మార్కెట్లలో అమ్మబడుతున్నదని అన్నారు. కొన్ని వార్తలు ప్రభుత్వానికి చేరాయని, జాతీయమయిన రాష్ట్రప్రభుత్వాలు దర్యాప్తు జరుపుతున్నాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

అట్టి దర్యాప్తులను స్పెషల్ పోలీస్ శాఖచే జరిపించాలని శ్రీ భూపేశ్ గుప్తా సూచించారు.

శ్రీ బి. బి. భార్గవ ప్రశ్నకు సమాధానమిస్తూ 1959 లో 8.07 మిలియన్ టన్నుల సిమెంటు అవసరమయితే 1961 లో 16.59 మిలియన్ టన్నుల సిమెంటు కొనాల్సి వుందని, కాని అదేకాలంలో సిమెంటు ఉత్పత్తి వరుసగా 6.98 మిలియన్ టన్నులు, 8.25 మిలియన్ టన్నులు ఉందని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

ఈ సంవత్సరంలో దేశంలో రెండు క్రొత్త సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ప్రయత్నాలు జరిగాయని, వాటిలో ఒకటి మైసూరు రాష్ట్రములోని అమ్మసేంద్రపద్ద నెలకొల్పుతున్నారని లక్ష టన్నుల ఉత్పాదక శక్తి గల ఈ ఫ్యాక్టరీ వచ్చే జూలైనుంచి పని చేయ ప్రారంభిస్తుందని, రెండవ ఫ్యాక్టరీ జమ్మూ కాశ్మీరులో 20 వేల టన్నుల ఉత్పాదక శక్తితో నిర్మిస్తారని, యీ సంవత్సరాంతానికల్లా తయారయి పోతుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

లేఖలు

విద్యారంగం: రాజకీయ నాయకులు

ఆర్యా,

ప్రాథమికవిద్యారంగమునుండి కాలేజీ వరకు విద్యాస్థాయి, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల కృషి, బంధుప్రీతి మొదలగు అంశాలు అడుగంటి పోతున్నవి. ఇదంతా రాజకీయ వ్యక్తి, బాధపడుతున్నాడు. వీటికి మన రాజకీయ నాయకులు చెప్పు కారణాలు నిజం కావు. నిజానికి ఈ రంగములో రాజకీయ నాయకులు పెట్టుకునే జోక్యమే ప్రధాన కారణమని చెప్పకతప్పదు.

పాఠశాలలో ప్రవేశాని కయితే, కృతార్థుడు కావడాని కయితే, ఉద్యోగం సంపాదించడాని కయితే, రాజకీయ నాయకుల సిఫార్సులు అవసర మవుతున్నాయి. తమకయిష్టమయిన ఉపాధ్యాయులను కావలసిన చోటుకు బదిలీ చేయించుట, యిష్టంలేని వారిని దూరంగ బదిలీ చేయించుట, వీరికి మిక్కిలి అత్యవసరాలుగ చేస్తూ ఉంటారు. యింతేగాదు, సెలవులు కాంక్షను కావాలన్నను, యింక్రిమెంట్లు కాంక్షను కావాలన్నను, ఎంత చిన్న పనికయిన వీరి సిఫార్సులు లేనిదే ఆఫీసుల్లో ఏ కాగితము చూసేవారే లేకపోయినారు. ఇందుచేత ఉపాధ్యాయులు తరచు బదిలీనులు మానివారి ప్రవేశం కోసం వారి దర్శనం తరుచు చేస్తూ వారు చెప్పినట్లల్లా చేయవలసి వస్తుంది. విద్యాత్రం కాస్త పలుకుబడి గల నాయకుడని చెప్పుకుంటున్న ఆసామిని మీరు కలిపెడుతూ ఉంటే రాత్రింబగళ్లు వారింటి చుట్టూ ఎంతమంది టీచర్లుంటారో చూడగలుగుతారు. నిత్యం వారి వెంట ఎంత రుపాధ్యాయు లుంటారో మాదవచ్చును. వీరిట్లా తిరగడం ఆ నాయకులకు యిదొక భోగంగాను, అదృష్టయోగంగాను భావించి, గర్వించి ఇంకను ఎక్కువమంది తమను ఆశ్రయించాలని అందుకు కావలసిన అవసరాలు వారికి కల్పిస్తూ ఉంటారు.

ఉపాధ్యాయులను, విద్యార్థులను రాజకీయాల్లో జోక్యం పెట్టుకోవద్దని బహిరంగ సభల్లో ఉపన్యాసాలిచ్చి, వారే తిరిగి వారిని బహిరంగముగనే రాజకీయాల్లోకి దింపి ఉపయోగించుకుంటూ ఉండడం ప్రజలు కండ్లారా చూస్తున్న సత్యం. వీరివిధముగ విద్యారంగములో జోక్యం పెట్టుకొని వారే నిలువంచేస్తూ ఆ తప్పు ఉపాధ్యాయులమీద, కార్యకర్తలమీద, ప్రజలమీద త్రోస్తూ తామంతో విద్యాభిమాను లన్నట్లుగ పైపై మాటలతో మాట్లాడుతుంటారు.

ఈ సమితులు, పరిషత్తులు వచ్చాక మరీ అధ్వాన్న పరిస్థితులు దాపరించాయి. అధ్యక్షులకు యిష్టమయిన వసతి, లేదా తన కులంవాడు కాకపోతే కుదురుపోట్లు సరిపోతుంది. అది మంచియే అయిన, చెడుదయినా ప్రతి ఉపాధ్యాయుడూ ఎప్పుడు తనకు ఎక్కడకు బదిలీ జరుగుతుందో అని కంగారుతో, భయంతో పనిచేస్తున్నారంటే ఇట్లా యీ రంగం ఎట్లా అభివృద్ధి పొందుతుంది? వీరి విధముగ తీరని కీడు చేస్తున్నారు.

పరిషత్తులు, సమితులు, ఏ ప్రభుత్వ సంస్థ అయిన గాని, సక్రమంగా జరుగుతుందని క్రింది ఉద్యోగులకు నమ్మకం చిక్కినప్పుడే వారును సక్రమంగా పనిచేస్తారు. అట్లా ప్రభుత్వ యంత్రాంగంలో వ్యాయామే జరుగుతుందని ప్రజలకు విశ్వాసం గలిగినప్పుడు వారును మంచిగనే పడుతారు. ముఖ్యంగా విద్యాశాఖలో నైనా యీ మంచి ఆదర్శంగా చూపించాలంటే విద్యారంగములో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు.

(విప్పనమండ) యు. వి. రెడ్డి,
రిటైర్డు టీచరు.

భూమి శిస్తు రెమిషన్

ఆర్యా, విశాఖజిల్లా, అనకాపల్లి తాలూకాకు చెందిన గ్రామం ఉగ్గినీ పాలెం. శ్రీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారు హామీ యిచ్చిన భూమి పన్ను రెమిషను ఉత్తరవులు 1961-62 (1871 ఫసలీ) సంవత్సరమునకు అనులు జరపలేదు. పన్నులు, సెస్సులు పెంచి నిర్బంధముగా వసూలు చేయుచున్నారు. గత సంవత్సరము వర్షములేమిచే పంటలు చెడిపోయినవి. కావ ప్రభుత్వమువారు రెమిషను ఉత్తర్వులు జిల్లా, తాలూకాధికారులకు పంపి శిస్తు వసూళ్లు ఆపుదల చేయుదరని నమ్ముచున్నాను.

తొయ్యేటి హనుమంతరావు,
(క్యాంపు: బళ్లారి)

* * *

గుత్తి భూతనఖా బ్యాంకు అవశ్యకత

ఆర్యా, అనంతపురంజిల్లా, కాడిపత్రిలో భూమి తనఖా బ్యాంకు వున్నది. ఈ బ్యాంకుకు, గుత్తి, ఉరవకొండ పట్టణాలు కలిపివారు. యీ అన్ని తాలూకాలకు కాడిపత్రి బ్యాంకు కూడలి చేసినందున, కాడిపత్రికి 60 మైళ్ళ దూరంలోవున్న ఉరవకొండ తాలూకావారులకు గుత్తికి 80 మైళ్ళ దూరంలో యీ బ్యాంకు వున్నందున యీ రెండు తాలూకాల ప్రజలకు ఎనుక్రమం కూడా కలుగుటలేదు.

ప్రస్తుతం యీ బ్యాంకువల్ల గుత్తి, ఉరవకొండ తాలూకా ప్రజలు అత్యధిక వ్యయ, ప్రయాసలవల్ల పనులు నెరవేర్చుకొనుచున్నారు. కోరేఅప్పకు అధికం భారంగా ఖర్చులు పెరుగుటచే పేద రైతులకు తగిన విధంగా గిట్టుట లేదు. కాడిపత్రి బ్యాంకులో రెండు తాలూకాలు కలిపినందున అధికారులకు పదవీభారము అధికమై పనులు తొందరగా జరుగడంలేదు. గత 4, 5 సం॥ నుండి క్షామం మా ప్రాంతాన్ని వ్యాపించి రైతులను తీర్చనస్థితి తెచ్చినది. గుత్తి గ్రామం కేంద్రం కావున కాడిపత్రి బ్యాంకు సంబంధించిన లెక్కలు తనిఖీ గానంటనే గుత్తి గ్రామంలో బ్యాంకు పెట్టినట్లయితే పేద రైతులకు జీవన సదుపాయం కలుగుతుంది. అంటు వ్యాధులవల్ల ప్రజలకు భయపడుతుంది.

గుంటూరు-అమరావతి రోడ్డు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మన ప్రభుత్వమువారు ఒక ఆసుపత్రిని నిర్మించారు. విద్యుత్ సౌకర్యాలు అయి దాదాపు 6 మాసాలు పైగా అవుతుంది. ఇంకా విద్యుత్ నీటి సరఫరాపనులు మాత్రమే మిగిలివున్నాయి. ఆ మిగిలిన పనులు త్వరగా చేయించి ఆసుపత్రిని ప్రజలకు అప్పగించి పేదలకు సేవ చేయగలరని ఆశిస్తున్నాను.

కొల్లా వెంకటేశ్వరరావు
(పెదకూరపాడు)

* * *

(జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి, లక్ష్మీపల్లి)

కాకానిక్షేత్రం నీటికొరత

ఆర్యా! గుంటూరుజిల్లా కాకాని క్షేత్రములో యాత్రికులు స్నానపానాదులు దర్శనము చేసుకొనవలసినదే. కనీసము బావిదగ్గర బక్కెటు వుండదు. ఆ ప్రాంతపు వ్యాపారస్థులు సరకులు కొనివయిదల కొనుటకు బక్కెటు ఎరువు ఇచ్చి బక్కెటు దొరికినందులకు సంతోషించి కొనవలసిన నీరు వుండదు. యాత్రికులు త్రాగుటకు మంచినీరు దొరుకుటకు దేవాలయ అధికారులు యాత్రికుల నుంచి డబ్బు రాబట్టుటయేగాని మతము, కాని, యాత్రికులకు కల్పించు సౌకర్యములు శూన్యము. ఇంత ఆసౌకర్యతతో యాత్రా స్థలము మన ఆంధ్రప్రదేశ్ నెచ్చటను కల్పించుటలేదు. దేవాలయ ప్రాంతములలో నీరు దొరకక హోటలు వ్యాపారస్థులు అనుకూలాలు పొందుచున్నారు.

ఈ క్షేత్రమునకు యాత్రికులు వేలకు వేలు వచ్చుచున్నారు. ప్రభుత్వమువారు దర్యాప్తుకొని యాత్రికులకు పుష్కలముగ నీరు దొరకునట్లు చర్యలు తీసుకొనగలరని ఆశిస్తున్నాను.

(విజయవాడ) ఎ. వి. దుర్గాప్రసాద్

* * *

గుంటూరులో తుమ్మరోగ అనుపత్రి

ఆర్యా, గుంటూరు నగరమునందు తుమ్మరోగులు నుంచులు నుంచి ఖిక్షయాటన చేస్తున్నారు. కొన్ని సమయాలయందు ఇరుకువీధుల్లో ప్రజలు వీరు తగలటం కూడా జరుగుతుంది. అంటు వ్యాధులవల్ల ప్రజలకు భయపడుతుంది.

గుంటూరు-అమరావతి రోడ్డు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మన ప్రభుత్వమువారు ఒక ఆసుపత్రి తుమ్మరోగులకు నిర్మించారు. విద్యుత్ పూర్తి అయి దాదాపు 6 మాసాలు పైగా అవుతుంది. ఇంకా విద్యుత్ నీటి సరఫరాపనులు మాత్రమే మిగిలివున్నాయి. ఆ మిగిలిన పనులు త్వరగా చేయించి ఆసుపత్రిని ప్రజలకు అప్పగించి పేదలకు సేవ చేయగలరని ఆశిస్తున్నాను.

కొల్లా వెంకటేశ్వరరావు
(పెదకూరపాడు)

రాజనీతి విశారదుడేగాడు రాజర్షితుల్యుడు రాజేన్ బాబు

అధ్యక్షపదవి విరమణ సందర్భంలో ఆంధ్ర ప్రముఖుల జోహార్: రాధాకృష్ణకు సుస్వాగత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి పదవి నుండి విరమిస్తున్న సందర్భమున డాక్టర్ బూరుల రామకృష్ణారావు తరఫున పంపకము ఇచ్చారు:

"భారత అధ్యక్షులు రాజర్షితుల్యులైన డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు తమ అధ్యక్షుపదవినుంచి విరమించుకొని ఆశ్రమదీక్షను స్వీకరించుచున్నారు. రాజనీతిజ్ఞులు అరుదుగా కాలమును నిరంతరము అపారమైన త్యాగశీలతతో దేశసేవ అన్ని రంగాలలో చేసి నేడు భారతీయ సంస్కృతినియొక్క ఉత్కృష్టమైన ఆదర్శానుసారము వానప్రస్థము అవలంబించదలచుట భారతావనికి గర్వకారణము. గాంధీమహాత్మునియొక్క అనుయాయులలో ముఖ్యుడు ముఖ్యమైన స్థానాన్ని కొందియున్న రాజనీతిజ్ఞులు ధన్యజీవులు."

"వారి స్థానమును అలంకరించే డాక్టర్ రాధాకృష్ణ పండితులుకూడా వారివలె సుగుణ గుణాలతో విరాజిల్లుచుండుట అత్యంత శుభావహము. వారు ఆంధ్రులైనందున ఆంధ్రులకు ప్రత్యేకముగా గౌరవాస్పదమైన విషయం. వీరుకూడా రాజర్షితుల్యులే. ప్రపంచవిఖ్యాతమైన తత్వశాస్త్రజ్ఞులుగా పేరుగాంచి కలవడుచుండు వేటి ప్రపంచమందు శాంతి వాతావరణాన్ని ప్రతిరింపజేసే కృషిలో వీరు ఎంతగానో పాలొనుచున్నారు. ప్రపంచముయొక్క తీక్ష్ణపరిస్థితులలో వీరు భారతావనికి అధ్యక్షులుగా ఎన్నుకోబడుట భారతజాతివారికేగాక ప్రపంచానికి శుభసూచకమైన సంఘటన. పదవీ నివృత్తి పొందుచున్న డా॥ రాజేంద్రప్రసాద్ గారిని అధ్యక్షుడు పదవి స్వీకరిస్తున్న డా॥ రాధాకృష్ణ పండితులకు హార్దిక స్వాగతములు, శుభాకాంక్షలు తెలుపుకొనుచున్నాను.

శ్రీదామోదరం సంజీవయ్య సందేశం

"రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధేయ పద్ధతులలో సంపూర్ణమైన విశ్వాసము కలిగి, అన్ని విధాలా గాంధీ సిద్ధాంతాలను ఆచరణలోనికి తీసుకువచ్చిన మహాపురుషుడు. హరిజనోద్ధరణ, సంఘసంస్కరణ, దేశస్వాతంత్ర్యోద్యమ సమయాలలో వారు వహించినపాత్ర ఉత్కృష్టమైనది. ఖద్దరు ప్రోద్యమం, పశ్చాదయ ప్రోద్యమములకు అండదండలు నొసంగుచు తీసుకుపోవుటకు త్రికరణ్యాలు పాటుపడుతున్న మహాశయుడాయన. గత పదేండ్లుగా వారు భారత రాష్ట్రపతిగా దేశవ్యవహారాలను చక్కదిద్ది ఆపదలకు ఘనతను ఆపాదమస్తకీకరించి ప్రతిష్టలను సమకూర్చించినరా జనీతి నిపుణుడు. రాజర్షిగా వారు నిఖిల ప్రపంచమునే శాంతి జరుపుచున్నారు. వారు చిరకాలము భారతీయులసేవ చేయుడానికి వారికి పరాత్పరుడు ఆయురారోగ్య విశ్వర్యాదులను ఇవ్వవలెనని ప్రార్థిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

"డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి పదవినుండి విరమిస్తున్నారు. మహాత్మా గాంధీ అనుయాయులలో ప్రముఖులైన శిష్యులలోకెల్లా అధికార పదవినుండి దిగి మరల ఆశ్రమవాసాన్ని స్వీకరించనున్నారు. దీనినిబట్టి మనము పూర్వాశ్రమాన్ని మరచి పోనుపదవి రూఢి అవుతున్నది. భారత దేశ రక్షణం బలపరాంతే ఆశ్రమ జీవనమే అని ఆయన అంగీకారంలోనే ఆయన అందువలన రాజేంద్రబాబు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ సిద్ధమైన ఆశ్రమ పదవిని స్వీకరిస్తున్నారు. భగవంతుడు వారికి దీర్ఘ ఆయురారోగ్య ప్రసాదించి వారిసేవను మనకు అందేయంగాక."

బ్రహ్మానందరెడ్డి

"డాక్టరు రాజేంద్రప్రసాద్ జాతీయ నాయకులు. దేశానికి చేసినసేవ అపూర్వము. అమూల్యమైనది. దేశములోనేగాక ఉన్నత పదవిని స్థించినప్పటికీ వారి నిరాడంబరత్వం చెప్పుకోదగినది. నిరాడంబరతను ప్రతిష్ట నిలబెట్టుకున్నారు. ఉన్నతంగా చదువు, నిరాడంబరత్వానికి ఆదర్శం. వారి పదవీ విరమణ వారికు తీరనిలోటు. అయితే వారిలా మహాపండితుడు, రాజకీయజ్ఞుడు దేశానికి కావడము ఊరట కలిగిస్తోంది.

కెంగుటూరు, మే 7: ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషనుకు చె

వ్యవసాయ పంటల పద్ధతుల నిర్ణయించేందుకు బిల్లు

త్వరలో రానున్నట్లు లోక్‌సభలో ఆహారశాఖమంత్రి శ్రీ పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 8:

వ్యవసాయోత్పత్తిని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం ఏదో ఒక శాసనాన్ని ప్రతిపాదించాలని ఆలోచిస్తున్నట్లు ఆహార శాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో వెల్లడించారు. ఈ శాసనం త్వరలోనే రావచ్చన్నారు.

శ్రీ మల్ప్రభో ప్రశ్నకు సమాధానమిస్తూ మొత్తం వ్యవసాయోత్పత్తివంతా కృషిలో పెట్టుకుంటామని, వెలుకు మొదలైన వాణిజ్య పంటలు ఆహార పంటలు వీటిని పండించే పద్ధతులను ఈ శాసనంలో నిరియించడ మౌతుందని శ్రీ పాటిల్ ఇల్లడించారు.

ఆహారపంటలు పండించే భూస్థారాన్ని ఇప్పుడు చెరకుపంటకు మళ్లించారు, దీన్ని ఎలా ఆపగలుగుతారు అని శ్రీమతి మహాత్రా, మరి పలువురు ప్రశ్నించారు. దీనికి శ్రీపాటిల్ పై సమాధానమిచ్చారు. అంతర్జాతీయ ఇంటా ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ 1960-61 లో 5784 వేల ఎకరాలలో చెరకుపంట వేసినట్లు తెలిపారు.

మేలిరకం వెలుకు పండించేట్లు చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని అడగ్గా, దేశంలో చెరకు పరిశోధనాకేంద్రాలు ఏవో కొన్నిరకాల సాగుకు తయారుచేశాయని, ఇవి ప్రపంచంలో ఏ దేశంలో నాటికి తీసిపోనని చెప్పారు.

కొండకు డకోటా ఢీ

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ మే 8: నిన్న నాగాలాండ్‌లో డకోటా విమానం కూలిన విషయాన్ని శ్రీ హెమ్‌బారువా రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ దృష్టికి తేగా విమానం కూలిన కారణం తెలియలేదని మానికదళ నిబంధనల ననుసరించి విచారణ జరుపవలసిందిగా ఆదేశించబడినదని రక్షణమంత్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

డకోటా విమానం కూలిన స్థలం చేరుకునేందుకు ఒక హెలికాప్టర్ విమానం ద్వారా ప్రయత్నించారని, కాని వాతావరణం బాగు లేనందు నా హెలికాప్టర్ ప్రమాదస్థలాన్ని చేరుకోలేక పోయినదని రక్షణ మంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అవసరపదార్థాలను పడవేసేందుకు పోయిన ఈ డకోటా విమానం ఉదయం 11-55 గంటలకు కూలినది. బోరట్ లోని వైమానికదళ స్క్వాడ్రన్ కు చెందినది. విమానంలోని 8 మందిలో 4 గురు వైమానికసిబ్బంది, తితిమ్మా 4 గురు సైన్యానికి చెందిన వైమానికులు. మొత్తం ఇద్దరుండి చనిపోయారు. ఈ 8 మందికి పాంతంలో విమానం నడపటంలో అనుభవంగడించినవారే. పైలట్‌ను డిశంబర్ 26 న జోర్హాట్ స్క్వాడ్రన్‌కు పంపారు. 2009 గంటల కాలం విమానాన్ని నడిపిన అనుభవజ్ఞుడు. ఓచారణ పూర్తయి, వివరిక అందేవరకు ప్రమాదానికి సంబంధించిన యితర వివరాలు తెల్పడం సాధ్యపడదు." అని శ్రీ కృష్ణమీనన్ చెప్పారు.

వరంగల్ జిల్లాకు 100 ఆర్.టి.సి.కొత్త బస్సులు

(స్వకీయ విలేఖరి)

వరంగల్, మే 8: వరంగల్ జిల్లాలో యిప్పటికున్న బస్సులస్థానే నడిపేందుకు 100 కొత్త బస్సులు సప్లయి చేయబడినవని రోడ్డురవాణా సంస్థ ప్రతినిధి తెల్పారు.

ఇప్పటిలో 45 బస్సులు వరంగల్ జిల్లాలోని వివిధ రూట్లలో నడుస్తున్నవి. 7 లేక 8 బస్సులు ఎప్పుడూ రిపేరీకొరకు వర్క్‌షాప్‌లో వుంటవి. గనుక వరంగల్ నగరంలో అదనంగా 4 బస్సులు, జిల్లా రూట్లలో అదనంగా మూడు బస్సులు నడిపేందుకు నిర్ణయించబడినది. ప్రస్తుతము వరంగల్—కొత్తపేటల మధ్య పైరోటు బస్సులు నడుస్తున్నవి. కాని యిప్పటినుండి రంగసాయిపేట వరకే ఒక పైరోటు బస్సు నడుస్తుంది" అని ఆర్. టి. సి. ప్రతినిధి చెప్పారు.

రెండు వర్గాలకు సంఘర్షణ

ఇద్దరి మృతి

కలకత్తా, మే 7: ఇదివరకే పదమరగా 16 మైళ్ళ దూరంలోవున్న సెరంపూర్‌లో నిన్నరాత్రి రెండువర్గాల ప్రజలకు జరిగిన సంఘర్షణలో ఇద్దరు మరణించారు, మరొకరు గాయపడ్డారని పోలీసులు తెల్పుతున్నారు.

బస్సు కండక్టర్‌కు, ఒక ప్రయాణికునికి జరిగిన తగాదా పెరిగి పెద్దదై ఈ సంఘర్షణకు దారితీసింది. పోలీసు 15 మందిని అరెస్టుచేశారు.

అంతరిక్షంలోకి విసరబడిన బంతి

50 వేల కిలోమీటర్ల వేగంతో పతనం

వాషింగ్టన్, మే 7: సూర్యుని వేడిమికి మించిన ఉష్ణోగ్రతలు కల వాతావరణంలో, భూమిపైది వస్తువులు పైనుండి క్రిందకు పడుతూ తిరిగి ప్రవేశించిన వస్తువు వాతావరణాలను పరిశీలించేందుకు అమెరికా సోమవారంనాడు ప్రయోగాన్ని జరిపింది.

ఇంగ్లీషు విల్లింగ్ వాలెనుకంటే పెద్దది కాని ఒక బంతి 'ట్రయల్ బేజర్' రాకెట్ ద్వారా అంతరిక్షంలో 800 కిలోమీటర్లకు మించిన ఎత్తుకు విసరివేయబడినది. ఈ బంతి గంటకు 50 వేల కిలోమీటర్ల వేగంతో అంతరిక్షం నుండి క్రిందికి పడుతూ వాతావరణ వలయంలో ప్రవేశించింది. అంతి వేగంతో వాతావరణంలో క్రిందకు ఆ బంతి పడుతున్న దారి అమితి కొంతివంతింగా కన్పించిందని అంతరిక్ష పరిశోధనా సంస్థ కార్యాలయం ప్రకటించింది.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మే 8: కొత్తగా నియమించబడిన ఇద్దరు సహాయమంత్రులు, 10 మంది ఉపమంత్రుల చేత ఇవాళ ఉదయం రాష్ట్రపతిభవనంలో రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ వుత్సవానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆయన ఇతరమంత్రులు హాజరయ్యారు.

సహాయ మంత్రి శ్రీ రాం సుభాగ్ సింగ్ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. మిగిలినవారు ఇంగ్లీషులో ప్రమాణం తీసుకున్నారు.

రాంలీలా మైదానంలో ప్రసాద్‌కు సన్మానం

10 వ తేదీనఏర్పాటు:దంతపు భారత్‌పటం బహూకృతి

న్యూఢిల్లీ, మే 8: పదవీ విరమణ చేస్తున్న రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ గౌరవార్థం ఈనెల 10 వ తేదీన రామ్‌లీలా మైదానంలో జరిగే "కవి సమ్మేళనం ఉత్సవ" కార్యక్రమాన్ని "రాష్ట్రపతి డా॥ ప్రసాద్ అభినందన సమితి" తయారుచేసి నిర్ణయించింది.

ఈ సమితికి డా॥ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షులు.

కిడ్నీలు వుత్సవ సందర్భంలో డా॥ ప్రసాద్‌కు దంతపు భారతపటము, బంగారురంగు జరీదారుతో సన్మాన పత్రము రచింపబడిన రాయల్ నీలి సిల్కు, గంధపు చెక్క పెట్టెలను డా॥ రాధాకృష్ణన్ భారతి పౌరుల తరఫున బహూకరిస్తారు.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ఈనెల 12 పున రామ్‌లీలా మైదానంకువచ్చి ప్రత్యేకంగా నిర్మించిన 12 ద్వారాల నుండా అభివందన సభ చేరుకుంటారు. డా॥ ప్రసాద్ 12 ఎండ్లు రాష్ట్రపతి పదవి నిర్వహణకు చిహ్నంగా యీ 12 గేట్లు నిర్మించబడినవి. ప్రధాని నెహ్రూ ఉపన్యసిస్తారు.

శ్రీ వెంకటేశ్వర సెనెట్ ఎన్నికలు

14 లోగా నామినేషన్లు వేయాలని సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేటుకు ఎం. ఎల్. ఏ. లనుంచి యిదివరకు ఎన్నుకున్న ఆరుగురిభ్యుల పదవీకాలం మార్చి 1 నుంచి పూరి అయినందున ఖాళీగావున్నాయి. వాటికొరకు నామినేషన్లు మే 14 వ తేదీనాటి సాయంకాలం 4 గంటలలోగా వేంకటేశ్వర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుకు అందజేయాలని కోరబడుతున్నది. నామినేషనులు ఆరుగురంటే ఎక్కువ దాఖలైతే వోటర్లకు వోటింగు కొరకిలాలను పంపుతారు. వారు వాటిని జూన్ 8 వ తేదీ సాయంకాలం 4 గంటలలోగా తిప్పి పంపాలి. ఉపసంహరణలకు గడువు మే 21 వ తేదీ. ఆ సెంట్రల్ సభ్యులే దీనికి వోటర్లు.

కొత్త కౌలుదారీ శాసన ప్రతిపాదన: మంత్రివర్గ నిర్ణయం

వెనుకటి బిల్లు, సెలెక్ట్ కమిటీ నివేదిక కాలదోషం పట్టిపోయిన ఫలితం

విద్యుదుత్పాదనకు నాలుగుటర్బైన్లు సప్లయి చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి

నేడే చీఫ్‌ఇంజనీర్ ఢిల్లీ ప్రయాణం: నైవేలి విద్యుచ్ఛక్తికోసం మద్రాసును అర్థించాలనికూడా సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 8:

ఆంధ్ర, తెలంగాణాప్రాంతములకు వర్తించే సమగ్రమైన కౌలుదారీ బిల్లును ప్రతిపాదించాలని నేను ఇక్కడ సమావేశమైన మంత్రివర్గము నిశ్చయించింది.

పాత కౌలుదారీబిల్లు, సెలెక్టు కమిటీ నివేదిక మురిగిపోయినందున ఈ నిర్ణయం జరిగినట్లు సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ సందర్భమున దానిని సెలెక్టుకమిటీకి పంపాలా అనే విషయంలో నిర్ణయం చేయవలసిన బాధ్యత నూతన శాసనసభపైన వుందని అన్నారు.

26 వేల కిలోవాట్ల కన్నతక్కువైన గ్యాస్ టర్బయినులు, ఆయిల్ ఫైర్డ్ సప్లయి చేయించవలసిందిగా భారత ప్రభుత్వమువారిని కోరాలని విజ్ఞప్తి యించారు. నాలుగు టర్బయినులకు కావలసిన విదేశీద్రవ్యము రు 8 కోట్ల వరకు సప్లయిచేయుటకు సాధ్యము గాకపోతే కనీసము ఆంధ్రప్రదేశ్ కోసము అమెరికాలో నిల్వవున్న 11 వేల కిలోవాట్ల రెండు టర్బయినులకు అవసరమైన విదేశీద్రవ్యము విడుదల చేయాలని కేంద్రాన్ని కోరాలి.

ఈ సందర్భమున విద్యుచ్ఛక్తి ప్రధాన ఇంజనీరు రేపు బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి కూడా కొంతకాలం అయినతరువాత ఢిల్లీకి వెళ్లవచ్చును.

నైవేలీ నుంచిగాని, మద్రాస్‌లో మరెక్కడ నుండిగాని విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసిందిగా మద్రాస్ ప్రభుత్వాన్ని కోరాలని నిశ్చయించారు.

కొత్తగూడెము థర్మల్ కేంద్రము కాలూకా వివరాలను మంత్రివర్గము పరిశీలించింది. ఈ ప్రాజక్టుకు ధన సహాయం చేస్తున్న ప్రపంచ బ్యాంకు ఆమోదమునకు అని సిద్ధంగావున్నాయి.

విజయవాడలోని ఆంధ్ర రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు రిజర్వు బ్యాంకు నుండి రైతులకు అప్పులు ఇచ్చే నిమిత్తము చేయనున్న 50 లక్షల అప్పుకు హామీ వుండటానికి నిశ్చయించారు.

రాజమండ్రి కాగితం మిల్లుకు కంపెనీ ఏర్పాటు

రాజమండ్రి పేపరు మిల్లుకు జాయింటు స్టాకు కంపెనీని ఏర్పాటు చేయాలని మంత్రివర్గము నిశ్చయించారు. ఈ కంపెనీలో అత్యధిక వాటాలు ప్రభుత్వానికి వుంటాయి.

హైదరాబాదులోని అల్వీన్ పేటలో కంపెనీ కొత్తగా జారీచేసే 85 లక్షల వాటాలలో రు 42 లక్షల వాటాలు తీసుకోవాలని మంత్రివర్గము నిశ్చయించారు.

నాంధా నగరం పతనం

ప్రభుత్వపక్ష ధృవీకరణ

వియంటైన్ (లావోస్), మే 8: ఉత్తరాది పట్టణము నాంధా ఆదివారం వాడు కమ్యూనిస్టు దళాల వశమైన విషయాన్ని ధృవపరుస్తూ లావోస్ మితవాద ప్రభుత్వము నేడొక ప్రకటన చేసింది.

నైవా, వియత్మీ (ఉత్తర వియత్నాం)కు చెందిన 18 ప్రత్యేకదళాలు తుదివాడి జరిపినట్లు ఆప్రకటనలోవుంది.

పాక్ పోలింగులో తుపాకి కాల్పులు

రావల్పిండి మే 7: ఇటీవల జరిగిన ఎన్నికల పోలింగు సమయంలో ఇరు పార్టీల మధ్య కొట్లాట జరిగి తుపాకి కాల్పుల ఫలితంగా ఒక వ్యక్తి గాయపడినట్లు తెలుపోంది. సుక్కూరు అస్పత్రిలో చేర్చబడిన ఆతని పరిస్థితి విషమంగా వున్నది. ఈ సందర్భంలో ఒకరిని అరెస్టుచేశారు.

ఖాట్మండు, మే 7: నేపాలీ, సైన్యం పై దాడికి కుట్ర జరపడానికి సహాయపడే, మరుదుపాకులను ఎత్తుకుపోయి వందుకు లీలువాన్ తెగకు చెందిన ఏడుగురు గ్రామస్థులకు రెండేళ్ల జైలు శిక్ష విధించారు.

కృష్ణానీటిపై మద్రాసు హక్కుల పరిశీలనకు ఆధారమేమిటి?

గుల్జారీలాల్ ప్రభుత్వంలేఖ: నిరసనతెలిపే విషయమై తెన్నేటికి, శ్రీ ఏ. సి. వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 8:

కృష్ణానదీ జలాలపై హక్కున్నట్లు మద్రాస్‌ప్రభుత్వం చేస్తున్న వాదనను గుల్జారీలాల్ నందా ఏ ఆధారంతో పరిశీలిస్తున్నదీ తెలియబరచవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ సంస్థాన్ని కోరింది.

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, తెఱకు రాష్ట్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వ్రాసిన సమాధానంలో యీ విషయం వెల్లడిఅయింది.

ఈ విషయంలో గుల్జారీలాల్ సంస్థానికి నిరసన తెలియజేసే విషయం, రాష్ట్రప్రభుత్వ లేఖకు వారివద్దనుంచి సమాధానం అందినమీదట నిర్ణయింపబడుతుందని తమ లేఖలో మంత్రి వివేదించారు.

కృష్ణాజలాలపై మదరాసుప్రభుత్వం తమ హక్కులను గుల్జారీలాల్ సంస్థానికి నివేదించటానికి అనుమతిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవైఖరివిషయం ఉన్నదీ తెలుపవలసినదిగా కోరుతూ శ్రీ విశ్వనాథం అప్పటి పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రికి లేఖ వ్రాసిఉన్నారు. ఇప్పుడు కొత్తగా యీశాఖను నిర్వహిస్తున్న శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ఏప్రిల్ 27న ప్రజాపార్టీ నాయకునికి లేఖకు సమాధానం పంపారు.

గుల్జారీలాల్ సంస్థానం ఊటీలో జరిగిన తుదివరుస చర్చల్లో మదరాస్ పాలాంటున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట్లోనే అభ్యంతరం తెలిపి ఉండవలసినదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

ప్రయాణీకుల పెట్టెలతయారీ

ఎగుమతి ఆర్డర్లువస్తే ఉత్పత్తి పెంచుతామని షానవాజ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 8: ప్రయాణీకుల రైలుపెట్టెల ఎగుమతికి గనుక ఆర్డరు వస్తే రైల్వే కర్మాగారాల ఉత్పాదకశక్తి అధికం చేయటానికి ఏర్పాట్లు చేయగలమని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పడంచారు.

ప్రస్తుతానికి ఎగుమతికి ఆర్డర్లేమీ లేవనీ, ఉత్పత్తి అవుతున్న రైలుపెట్టెలన్నీ దేశంలోనే వినియోగిస్తామన్నారనీ ఆయన అన్నారు.

విదేశాలనుండి ఆర్డర్లువస్తే ప్రభుత్వం హర్షించగలదనీ, రైలుపెట్టెల ఎగుమతి వల్ల విదేశీ మారకద్రవ్యం లభ్యం కావటమే అందుకు కారణమనీ మంత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికాకాలంలో 8800 ప్రయాణీకుల రైలుపెట్టెలు తయారు చేయటానికి అనువుగా వుత్పాదకశక్తిని ఏర్పాటు చేయటం జరిగిందనీ, ఒక్కొక్క ప్రయాణీకుల పెట్టెధర రమారమి లక్షా యాభై వేల రూపాయలు ఉంటుందనీ మంత్రి అన్నారు.

వాటాటికి పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలు తీర్చేందుకుగాను పెరంబూరు రైల్వే కర్మాగారంలో వార్షికోత్పత్తిని 850 రైలుపెట్టెల నుండి 700 కు పెంచటం జరిగిందనీ, అదేవిధంగా ఇతర రైల్వే కర్మాగారాలలోని ఉత్పత్తులనుకూడా పెంచటం జరిగిందనీ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ వెల్లడించారు.

ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ఒంగోలు, మే 1: చైర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ నిన్న సమావేశమై ప్రజాలోగో పరిరక్షణకు అవసరములైన వాటిని జరీదులో చేసే నిమిత్తము రు. 15 వేలు మంజూరు చేయుటకు తీర్మానించింది. (స్వ. వి.)

మాజీ సైనికోద్యోగుల కోర్కెలు

పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: ఆంధ్రప్రదేశ్ సైనికులు నావికులు వైమానికుల మండలియొక్క శాలగర వార్షిక సమావేశం, ఇక్కడ సచివాలయంలో కార్మిక రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతనను ఈనెల మూడవ తేదీనాడు జరిగింది.

మంత్రిమండలి సభ్యులకు ఆహ్వానం చెబుతూ "రక్షక దళాలలోని ఏ ఒక్కరూ తమ కార్యనిరతికి, కర్తవ్య దీక్షలోను మరొకరికి తీసిపోరు" అన్నారు. "మాజీ సైనికోద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు యీ మండలియొక్క సహకారంతో పెంపొందించడం సాధ్యమని" ఆయన అన్నారు.

మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన అనేక విషయాలు చర్చించిన తరువాత యీ మండలి ఏకగ్రీవముగా క్రింద్రుచ తీర్మానాలను చేసింది.

(1) మాజీ సైనికోద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలకు గ్రాంటును మళ్ళీ యివ్వాలి.

(2) అర్హత వున్నవారికి మోటారు నడిపే లైసెన్సులు ఉచితంగాఇవ్వాలి.

(3) గవర్నమెంటువారు వ్యక్తులకు యిచ్చే భూములను, రాజకీయ బాధితులకేలా యిస్తారో అలాగే భూమి లేని మాజీ సైనికులకు కూడా ఇవ్వాలి.

మరో తీర్మానంలో యుద్ధానంతర సైనికనిధి సంఘం వారు మాజీ సైనికులకు సంక్రమించే క్షయ వంటి వ్యాధులకు చికిత్సకై సాయం మంజూరు చేసే విషయం ఆలోచించాలని కోరుతూ మరో తీర్మానం చేయబడింది.

నాగుల చేజిక్కిన భారత వైమానికదళ సైనికులు

బర్మా పోలీసులకు అప్పగింత

న్యూఢిల్లీ, మే 8: గత సంవత్సరం ఆగస్టులో నాగవిద్రోహులచే చిక్కిన నలుగురు భారతి వైమానిక దళానికి చెందిన వ్యక్తులను నాగులు మే 6 వ తేదీన బర్మాపోలీసులకు భారతి బర్మా పరిహద్దువద్ద అప్పగించారు. ఈ నలుగురూ ఆరోగ్యంగానే ఉన్నారు. వీరిని హెలికాప్టర్‌లో రంగూన్‌చేర్చి అక్కడి భారతి రాయబార కార్యాలయానికి అప్పగింత పెట్టటానికి బర్మా సైనికాధికారులు ఏర్పాట్లు జరుపుతున్నారని రంగూన్ రేడియో ప్రకటించింది.

గవర్నర్ కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 9: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ సతీ సమేతంగా ఈ నెల పదునాలవ తేదీన బయలుదేరి విశాఖపట్నం వెడతారు. వేసవి కార్యాలయంలో వారు మే 31 వరకూ ఉంటారు. వారు తిరిగి హైదరాబాదుమంచి జూన్ 4 వ తేదీన బయలుదేరి ఢిల్లీ వెళ్తారు. హరిద్వారి ఋషీకేశ్‌లను సందర్శించుకుని తిరిగి హైదరాబాదు వస్తారు.

కృష్ణా గోదావరీ సంఘ అఖిలపక్ష సభ

మే 11 న విజయవాడలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 7: కృష్ణా గోదావరీ సంఘం తాలూకు అఖిలపక్ష సహాసభ కార్యావరణ సంఘ సమావేశం మే 11 న విజయవాడలోని థియోసాఫికల్ లాడ్జిలో జరుగుతుందని ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్రాస్తున్నారు.

స్థానిక సంస్థలనుండి శాసనపరిషత్‌కు ఎన్నిక

మరో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి శాసన పరిషత్ ఎన్నికకు మరో ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు ఖరారు అయినాయి. మొత్తము 11 ఖాళీలకు 6 పేర్లను ఆదివారమునాడు ప్రకటించి వున్నారు.

శ్రీ టి. శ్రీరామమూర్తి (శ్రీకాకుళము), శ్రీ యం. చెన్నకేశవరెడ్డి (కరీం నగర్) పేర్లను నిన్న సాయంత్రము ప్రదేశ్ ఎన్నికల సంఘం ప్రకటించింది.

'ఎస్టేట్' నిర్వచనం మార్చుకురాజ్యాంగం సవరణ: కేంద్ర ఆలోచన

(త్రివేంద్రం, మే 7:

రాజ్యాంగములోని 31 వ అధికరణములోని 'ఎస్టేట్' నిర్వచనాన్ని సవరించే నిమిత్తము రాజ్యాంగ సవరణకు కేరళ ప్రభుత్వము చేసిన విజ్ఞప్తిని ప్రణాళికాసంఘం పరిశీలిస్తున్నదని కేంద్రప్రభుత్వము కేరళ ప్రభుత్వానికి తెలియజేసింది.

ఒరిస్సా, మైసూరు రాష్ట్రాలు కూడా యిదేవిధమైన రాజ్యాంగ సవరణలను కోరివున్నవని అధికారిత్యా యిక్కడ తెలిసింది.

కేరళ గోడ్, హోస్ దుర్గ్ తాలూకాలలోని రైత్వారీ భూములు, రాజ్యాంగంలోని 31 వ అధికరణ నిర్వచనం క్రిందకు వచ్చే ఎస్టేట్లు కావని, కనుక వ్యవసాయ సంబంధాల చట్టము వాటికి వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చినది. అందుచేత మలబార్ ప్రాంతంలోని పై రెండు తాలూకాలలో వ్యవసాయ సంబంధాల చట్టమును అమలు జరుపడంలోని యిబ్బందులను పరిష్కరించే దృష్ట్యా కేరళ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ప్రతిపాదన చేసింది.

రైత్వారీ భూములన్నిటినీ కూడా ఎస్టేటు నిర్వచనం క్రిందకు వచ్చేట్లు చేర్చాలని కోరటమే కేరళ సవరణ ప్రతిపాదన ముఖ్యోద్దేశము.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అమీర్ రాజా ప్రణాళిక సంఘం తాలూకు భూసంస్కరణల ప్రధానాధికారి కేరళ వ్యవసాయ సంబంధాల చట్టము దానిని అమలు పరచడానికి సంబంధించిన వివిధ అంశాలపై కేరళ రివెన్యూ న్యాయశాఖల మంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్‌తో నేడు చర్చించారు.

శ్రీ రాజా కేరళ వ్యవసాయ సంబంధాల చట్టానికి చేయదగు కొన్ని సవరణలను సూచించారని, వాటిని కేరళప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిసింది. ఈ చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన 'ల్యాండ్ బోర్డు' సభ్యులతో శ్రీ రాజా నిన్న చర్చలు జరిపారు.

ఆల్జీరియాలో అబలల హత్య

రహస్యసంస్థఘాతుకకాండలో కొత్తమార్పు

ఆల్జీయర్సు మే 8: ఆల్జీరియాలో నిన్న దేశవ్యాప్తముగా జరిగిన హింసాకాండలో చనిపోయిన 30 మందిలో తెల్ల ముసుగులో వున్న నలుగురు ముస్లిం స్త్రీలు కూడా వున్నారు. చనిపోయినవారిలో ముస్లిములు 21 మంది వున్నారు.

రహస్య సైనిక వ్యవస్థచే ముస్లిం స్త్రీల హత్యాన్ని దౌర్జన్య చర్యలలో కొత్త మార్పుగా భావిస్తున్నారు. ఇంతవరకు రహస్య సైనికసంస్థ ముస్లిం స్త్రీల జోలికి పోలేదు.

29 మంది, అధికముగా ముస్లిములు నిన్న గాయపడ్డారు. రహస్య సైనిక వ్యవస్థ ఆల్జీయర్సులో రెండు హోటళ్లు, హోటేళ్ళ, సయ్యరీ, కేఫ్ అబ్బాస్‌లో చెరొకదుపా నిలువ దోపిడి చేసి 186,805 ఫ్రాంకులను స్వాధీనము చేసుకున్నారు.

ఆల్జీయర్సులో ఒక సంఘటనలో 300 మంది ముస్లిములు ప్రభుత్వ స్కూల్‌లో ఒక యూరోపియన్‌ను చిత్రవధ చేశారు. ఒక స్త్రీతో సహా 8 మంది యూరోపియనులను ఇతర సంఘటనలలో ముస్లిములు అపహరించారు.

రహస్య సైనికసంస్థను సమిష్టిగా ఎదుర్కొనే మార్గాలను అన్వేషించే నిమిత్తము మరల ఫ్రాన్స్, ఆల్జీయర్సుల సమావేశము అవసరము కావస్తుని ట్యూనిస్‌లోని అమెరికన్ అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు. ఆల్జీరియన్‌లచే ఏకపక్ష చర్య అంటూ వుండదని కూడా ఈ వర్గాలవారు అంటున్నారు:

ఒక జనరల్ తోసహా అయిదారుగురు జర్మనీలోని ఫ్రెంచి వున్న వోద్యోగులు సైన్యాన్ని రహస్య సైనిక సంస్థ పట్రలోకి దింపటానికి యత్నము జరిగిన అనంతరము అరెస్టు అయినట్లు పారిస్‌లోని అభిజ్ఞవర్గాలవారు చెపుతున్నారు.



భారతరాయబారిపై రష్యాలో ఏ ఆంక్షలూ లేవు

ఏప్రాంతానికైనా స్వేచ్ఛగా వెళ్లవచ్చునని లోక్‌సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 7: రష్యాలో ఏ ప్రాంతాన్ని సందర్శించాలన్నా మాస్కోలోని భారత రాయబారికి ఎట్టి ఇబ్బందీ లేదని ప్రధాని, శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు.

విదేశీ రాయబారులపై రష్యా విధించిన నిబంధనలు రష్యా ప్రభుత్వం 'సోషలిస్టు రాజ్యాలు' అంటున్న రాజ్యాలతోపాటు అన్ని రాజ్యాలకు వర్తిస్తాయా అని నేడు లోక్‌సభలో ఒకరు ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఈ నిబంధనలు పోషులిస్టు రాజ్యాలకుకూడా వర్తింపబడుతున్నాయేమో కాదు ఖచ్చితంగా చెప్పలేమని భారత్ రాయబారులకుమాత్రం ఎట్టి ఇబ్బందీ కలుగటంలేదని తెల్పారు.

మాస్కోకు 40 కిలోమీటర్ల పరిధిలోనున్న ప్రాంతాన్ని దాటివెళ్ళటానికి రాయబారులు రష్యా ప్రభుత్వానికి రెండు గోజులముందుగా నోటీసివ్వవలసియున్నదని అంతకుముందు విదేశీ వ్యవహారాల సహాయమంత్రి, శ్రీమతి లక్ష్మీమీనన్ ఒకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

భారత ప్రభుత్వం రష్యా రాయబారితోపాటు విదేశీ రాయబారులపై ఎట్టి ఆంక్షలు విధించలేదని వారు తెల్పారు.

రష్యాలోని ఆంక్షలు అన్నిదేశాల రాయబారులపై సర్వసామాన్యంగా విధింపబడే ఆంక్షలేనని భారతి రాయబారితో రష్యా ఎంతో సానుభూతికలిగి ప్రవర్తిస్తున్నందున ఈ విషయంలో ఆరోపణ చేయవలసిన అవసరమేమీ లేదని శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు.

శాసనపరిషత్ ఎన్నికలు

ఉపాధ్యాయుల పోటీ ప్రభుత్వ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 30: ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న పాఠశాలలు, కళాశాలల్లోని ఉపాధ్యాయులు శాసనమండలికి ఉపాధ్యాయ నియోజకవర్గాలనుంచి పోటీచేసే విషయమై ఉపాధ్యాయులు పోటీచేసేముందు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలా? లేక వారు తమ పదవిలోనే వుండి ఎన్నికలకు పోటీచేయవచ్చునా? ఎన్నికైతే వారు తమ పదవులలో వుండవచ్చునా అనే విషయాలను గురించి పెక్కు విచారణలు ప్రభుత్వానికి అందినవి. అందుకై వారి సౌకర్యం కోసం ఈ క్రింది వివరణ జారీచేయబడుతున్నది.

ప్రభుత్వ సహాయం పొందుతున్న పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తూ గణనీయమైన సేవచేసే ఉపాధ్యాయులు శాసన సంస్థల ఎన్నికలకు ఎన్నికల న్యాయ సూత్రాల ప్రకారం అనర్హులు కారు. క్రమశిక్షణ నిబంధనల క్రింద విధించిన నిబంధనలను విద్యాశాఖ 1958 మే 6వ తేదీన వెలువరించిన జి. ఓ. యం. యస్. 1168, 1961 అక్టోబరు 10 తేదీన వెలువరించిన జి. ఓ. యం. యస్. నెం. 8212 లకు ఉత్తరువుల ద్వారా తొలగించారు. కనుక ప్రభుత్వ సహాయం పొందుతున్న సంస్థలలోని ఉపాధ్యాయులు తమ పదవిలోనే వుండి శాసనమండలికి ఉపాధ్యాయ నియోజక వర్గాల నుంచి పోటీ చేయవచ్చు. అయితే ఇలా ఎన్నికైనవారు తమ పదవిలో వుండదానికి సక్రమంగా నిర్వహించడం లేదని ఆ సంస్థల యజమానులు భావిస్తే అతనికి శాసన మండలిలో సభ్యత్వం వున్నంతకాలం గాని, కొంతకాలం మాత్రంగాని కలవు తీసుకోవలసిందని పాలకవర్గం వారిని ఒత్తిడి చేయవచ్చు.

ఉప్ప సంఘం

శ్రీ కానుంగో ప్రకటన

న్యూఢిల్లీ, మే 7: లవణ పరిశ్రమాభివృద్ధికై స్వేచ్ఛాపాలన కల ఒక కేంద్ర ఉప్పుసంఘాన్ని ఏర్పాటు చేయటానికి కేంద్రప్రభుత్వం వుద్దేశించిందని నేడు లోక్‌సభలో కేంద్ర పరిశ్రమలమంత్రి, శ్రీ ఎస్. కానుంగో వెల్లడి చేశారు.

ఏర్పాటు కానున్న ఈ బోర్డు సంఘం ఒకవంక ఉప్పు పరిశ్రమాభివృద్ధి పనులను నిర్వహించటమేగాక, వేరొకవంక ఉప్పు పరిశ్రమ కార్మికుల సంక్షేమానికి పూనుకుంటుందని వారు తెల్పారు.

సదులపై కేంద్ర ఆధిపత్యానికి రాజ్యాంగ సవరణ అనర్థం

టి. టి. కె. సూచనపట్ల శ్రీ తెన్నేటి విమర్శ

మద్రాసుకు సప్లయిచేసేందుకు కృష్ణా గోదావరి సదులలో నీరులేనట్లు నిర్ధారణ అయిందని జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 7:

దక్షిణాదికి మళ్ళించటానికి కృష్ణలోగాని, గోదావరిలోగాని మిగులు జలాలు ఏవీ ఉండవని ప్రజాపార్టీ నాయకుడు, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు స్పష్టం చేశారు.

అంతరాష్ట్రీయమైన కేంద్రానికి అజమాయిషీ ఉండాలనే సూచనకు అనుకూలంగాగల ఒకే ఒక అంశం, యీ విషయాన్ని ప్రతిపాదించిన వ్యక్తి ప్రధానమంత్రికియిష్టుడు కావటమే. అయితే యింతటి ప్రధానమైన విషయాల్లో ప్రధాని న్యాయాన్యాయాలను చక్కగా విచారిస్తాతనే నేను నమ్ముతున్నాను' అని యీ సాయంత్రం పత్రికలకు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

మద్రాసులాంటి నీటి ఎద్దడిగల రాష్ట్రాలు పొరుగురాష్ట్రాలలో మిగులు జలాలను ఉపయోగించుకునే పథకాన్ని కొనటానికి పిల్లిఖుండా అంతరాష్ట్రీయదులమీద కేంద్రం అజమాయిషీ ఉంచుకోవాలని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న చేసిన ఒక సూచనను ప్రస్తావిస్తూ శ్రీ విశ్వనాథం యీ ప్రకటన చేసినట్లు కనిపిస్తుంది.

తమ ప్రకటనలో శ్రీ విశ్వనాథం యింకా యీ విధంగా పేర్కొన్నారు: "నీటి ఎద్దడి రాష్ట్రాలకు పొరుగు రాష్ట్రాలనుంచి నీరు లభించేటట్లు, వదులపై కేంద్రానికి అధికారం యిచ్చేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని బాహాటంగా ఒక పెద్దమనిషి యిప్పుడే ఒక సూచన చేశారు. కృష్ణా జిల్లాలో వాటాకొవాలంటున్న మద్రాసును దృష్టిలో పెట్టుకొని యీ సూచన చేయటం జరిగింది.

కృష్ణా, గోదావరీ వదులలో మద్రాసుకులభించదగినంతమిగులునీరు ఉన్నదని యిప్పుడు వాదిస్తున్నారు. ఈ మిగులు యథార్థమా, బూటకమా పరిశీలిస్తే తెలుస్తుంది. 1951 లో యీ వదుల జలాలను కేటాయించటానికి ప్రణాళికా సంఘం అంతరాష్ట్ర సమావేశాన్ని ఏర్పాటుచేసినప్పుడు, బొంబాయి, మైసూరు, మద్రాసు, హైదరాబాద్‌లు, కృష్ణ మీద 2685 టి. యస్. సి కి, గోదావరిమీద 2686.7. టి. యం. సి కి పనికొలుపమర్పించాయి. బొంబాయి 17 సంవత్సరాల ప్రణాళికను ఒకే దానిని సమర్పించింది.

అయితే 1894 నుంచి కృష్ణలోనూ 1881 నుంచి గోదావరిలోను ఏటా పేరిస్తున్న ప్రవాహ వివరాలనుబట్టి కృష్ణలో 1745 టి. యం. సి., గోదావరిలో 2500 టి. యం. సి. మాత్రమే సప్లయి అవుతున్నవి.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ప్రకటన

గోదావరివది జేసిస్‌లోను కృష్ణా వదీలోయలోను గల నీటిసప్లయిల వివరాలన్నిటిని కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం, అంతరాష్ట్ర సమావేశానికి అందజేసిన పత్రంలో యీ విధముగా ఉంది.

కృష్ణా వది విషయంలో: "కొత్తగా కట్టదలచిన ప్రాజెక్టులను, లేదా నిర్మాణంలో ఉన్నవాటిని పరిశీలించినప్పుడు మొత్తం 1940.5 టి. యం. సి. కృష్ణా జలాలు కావలసి ఉంటాయి. అంతకుముందే నిర్మాణంలో ఉన్న వదుల అవసరాలకు కేటాయించిన తరువాత 970 టి యం సి నీరు ఉంటుంది. దీనినిబట్టి ఉత్తరోత్తరా వదీ జేసిస్‌లో లభించే నీటికి రెట్టింపు నీరు కావలసివస్తుంది."

ఇక గోదావరి విషయంలో: "ప్రస్తుతం దృష్టిలో ఉన్న ప్రాజెక్టులన్నిటి యొక్క మొత్తం అవసరాలను తీర్చటానికి యిప్పుడు లభిస్తున్న సప్లయిలు బొటాబొటుగా సరిపోతవి.

ఈ విషయాలను అన్నిటినీ పరిశీలించిన మీదటనే భోస్లా సంఘం, గోదావరి జలాలను కృష్ణలోకి మళ్ళించాలనే సూచనను త్రోసిపుచ్చింది.

"కాబట్టి కృష్ణాజలాలలో మద్రాస్ 2300 టి యం సి కావాలని కోరగా 470 టి యం సి కేటాయించబడ్డది. అదే విధముగా గోదావరి జలాల విషయంలో 1035 టి యం సి కావాలని మద్రాసు కోరగా 898 టి యం సి ని కేటాయించటం జరిగింది.

"మద్రాస్ చీఫ్ ఇంజనీరు, సిమెంటు సమూహాన్ని ఆధారంగా తీసుకొని 8 శాతం నీరు అదనంగా లభిస్తుందని ఈ సమావేశంలో చెప్పినమాట యథార్థమే. బొంబాయి, మైసూరు, హైదరాబాదు ఇంజనీర్లు మాత్రం ఖచ్చితంగా లభించే నీటి ప్రవాహాన్ని ఆధారం చేసుకొని వాదించారు.

ఇప్పుడు సుల్తాని సంఘం వచ్చిన తరువాత ఒక కొత్త ఆలోచన కలిగింది. (ఎ) ఒక నిర్ణీతసూత్రం ఆధారంగా కృష్ణా, గోదావరి వదులల్లోని ప్రవాహాల మొత్తాలను లెక్కలు కడుతున్న మద్రాస్ ఇంజనీర్ల బందరినీ శ్రీ సుల్తాని ఖండించారు.

ఇదేవిధంగా (బి) తమ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు యిచ్చే సూత్రాన్ని బోధిస్తున్న మైసూరు ఇంజనీర్ల వాదాన్ని కూడా ఆయన త్రోసివేశారు. (సి) ఇదే సూత్రాన్ని తమ పబ్లిక్ వర్క్స్ శాఖ మున్యూయల్స్‌లోను, ఇంజనీరింగ్ కళాశాలల్లోను అనుసరిస్తున్న బొంబాయి ప్రభుత్వాన్ని కూడా ఆయన ఖండించారు.

వీరందరూ అనుసరిస్తున్న యీ సూత్రాన్ని కాదని మరో కొత్తసూత్రం ప్రకారం ఎక్కువ నీరు పొందించవచ్చునని సూచించారు. అయితే అది ఆయన సిద్ధాంతం. కాని సిద్ధాంతాలు నీటిని ఉత్పత్తి చేయవు.

తన సిద్ధాంతాన్ని గురించి పరిశోధన సాగించ వలసినదిగా పూనా, పెంగుయిలలోని పరిశోధన కేంద్రాలను ఆయన కోరారు. దురదృష్టవశాత్తు వారు ఆయన సిద్ధాంతాన్ని బలపరచలేదు. గుల్తాతీ సంఘం వారిని సంతృప్తిపరచటానికి ఏర్పాటుచేయబడిన హీరాయత్ సాగర్ ప్రయోగాత్మకనమూనా. వారుగూడా ప్రస్తుత వివరాలనే ధృవపరచారు.

ఇదంతా పరిశీలిస్తే కృష్ణా గోదావరి వదుల్లో మిగులు ఉంటుందనేదియథార్థం కాదనీ కేవలం బూటకమేనని తేలిపోయింది.

తగినంత నీరులేక కృష్ణాజిల్లాలోని తన అవసరాల్లో సగభాగం మాత్రమే తీరకపు లభించినందువల్ల ఆంధ్ర, తన నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1/3 భాగం మాగాణిసాగు 2/3 మెట్ట సాగుకు వీలుగా రూపొందించు కోవలసి వచ్చింది. వదిని ఆనుకొని ఉన్న గుంటూరుజిల్లాలోని చాలా భాగాన్ని వదలి వేయవలసి వచ్చింది కొన్ని దశాబ్దాలుగా సాగునీరు అరుస్తున్న ప్రాంతాల్లో గూడా రెండవపంట అంటే ఏమిటో ఆంధ్రులకు యిప్పటికి తెలియదు. అయినా గూడా మనకేదో నీరిక్కడ మురిగిపోతున్నదని అందరూ అంటున్నారు.

ఒక వేళ మళ్ళించినా ఆ 'అదనపు' నీరాన్ని ఒప్పుకున్నా గూడా గోదావరిలో తన స్వంత అవసరాలకు చూపనంత జలసంపత్తే ఉంటుంది. కృష్ణలో తన లెసిస్‌లోనే దాదాపు 40 శాతం లోటు తేలుతుంది. ఇదంతా తేటతెల్లంగా కనిపిస్తున్నప్పటికీ మదరాస్ రాజకీయవాదులు కృష్ణలో మిగులు జలాలను గురించి మాటాడుతారు. ఈ అన్నిటికంటె దుష్టమైన విషయం పొత్తిగా ఎలాంటి పుక్కుటేని ముద్రను వాదాన్ని బలపరచటానికి రాజ్యాంగాని సవరించాలన్న సూచన."



ఇటీవల ఢిల్లీలో జరిగిన తూర్పుమండలం డేవిస్‌కప్ టెన్నిస్ ఫైనల్ డబుల్స్ మ్యాచిలో ఫిలిప్పిన్స్ ఆటగాళ్ళు డెయిరో, జోస్‌లను (నెట్టుకు అవతలవున్నవారు) భారత యువక్రీడాప్రవీణులు ప్రేమ్‌జిత్‌లాల్, కె. ముఖర్జీలు 3-1 సెట్లతో ఓడించినప్పటి చిత్రం.

మీ కేమైనా
ట్రాన్స్‌ఫార్మర్
సమస్యలు వున్నచో
.....మా క్యాటలాగు వానిని పరిష్కరించును
మూడొక్క పెక్కు రకములయిన
రాష్మీ ట్రాన్స్‌ఫార్మరు
ఎను మరువకండి
ఇవి స్టాకువద్ద నుండి డెలివరీకి సిద్ధముగా నున్నవి. అమ్మకము తర్వాతకూడా పర్యవేక్షణ వుండగలదు.
అజిత్ రేడియో కార్పొరేషన్,
34, వికలీదాస్‌రోడ్, P.B.నెం. 2057
బొంబాయి 2. ఫోన్: 89546-30717
గ్రామ్: QUICKSTART
Rashmi
UAA-ARC-44

అధిక ఉక్కు ఉత్పత్తి అంటే అధికాహారోత్పత్తి అన్నమాటే
ఆ అంచైన మెరుపు రేఖల్లో ఉక్కుబాగరి: వేడిమి పరపరా కెగబడ్డ లోతైన తుప్పుపట్టి పోతోంది ఉక్కు. ఆ ఉక్కువల్ల మానవ నిత్యవాడ అల్లలాడి పడుతు అల్లాడోంది.
ఇదంతా ఇంకా పాత పద్ధతే కదూ: కాని ఇందులో ఉక్కు కొత్తదనం తొలగ పుంది. పొర్వత్రి కొయ్యకాగరిపోయి ఉక్కు బాగా పట్టి కొంచెం తక్కువప్రమాణంతోనే ఉక్కుని పంపాయం పొందటానికి అవకాశ కోవ్వడ మంది. అనుభవంలోనే అవకాశ అనుకూల పంథైనప్రత్యామ్నాయ అవకాశ అవుతుంది. అప్పుడు అలవి ప్రాణి ఇంకనుకుంటు పెద్దదా ఇప్పటికంటే పెద్దదిగా అయిన పంపాయాన్ని ఇస్తుంది. త్వరలోనే ప్రజలకి అప్పటికంటే ఇంకొంచెం ఎక్కువ ఉక్కు పొరలతో ఈ ఆకారం అందరికీ అందిస్తుంది.
ఆ క్షేమంలోనే మీకు, నాకు, అందరికీ ఎక్కువ ఉక్కు అధిక కేటాయింపులకే పోట్లాట కృషి పడ్తోంది. మీకు చేసే ఈ సేవ ద్వారా మేము దేశాభివృద్ధికి కోవ్వడుతాము. అదే మా భాగ్యం.
ది ఇండియన్ బరవ్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్
INDIAN ISCO STEEL
దక్షిణ ఇండియాలో ఏజెంట్లు: దక్షిణ ఇండియా ఎక్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

పెప్సొడెంటు మరియు
గుండె బిల్లల్లను
మరియు
నివారించేయడం
మీ దగ్గర త్వరితంగా పోవును
పెప్సొడెంట్ యొక్కంది, పొట్టు నిరాటంకి తప్పకుండా అందరి కనుకనక అతికించుకొనుటకు, అవి గొంతు పట్టి, రొమ్ము పట్టుకొని, దగ్గు శేక అయినప్పుడు గరిటెలతో క్రమేణ అవుతుంది. పెప్సొడెంట్ గరిటెలు గరిటెలు క్రమంగా గరిటెలు గరిటెలు గరిటెలు క్రమేణ
ఇందులో పోషక ఓషధులు కేవు పిల్లలకి పెరుగుదలకు ఇవ్వబడ్డవి. రొమ్ము పరిశోధనలు, గొంతు పెప్సి, పరిశోధన, అధిక కనుక జలదులు, దగ్గులను త్వరితంగా నివారించుకు
మరియు వ్యాపారులందరికి పంపబడుతున్నవి
పి. జి. పుల్‌పార్ట్ (ఇండియా) ప్రైవేట్ లి.
సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, శ్రీనివాసనాయకన్ వీధి, మద్రాసు-3.

ఉచిత బహుమానం
మీ వార్షికోత్సవం కోసం
ఈ స్టీల్ కేసుగల ఫ్రీ వాచీ (స్వీస్) మీ భార్యకి మరియు మీ కుమార్తెకి ఉపయుక్త పైనది, అందంగా కనపడుతుంది. మీరు రిగువ క్యాలెండర్ కూపోలో ఏ ఒక్కటైనా ఆర్డరు యిస్తే చాలు.
"మారిసన్" ఎస్ 5 విత్మాణం. ఆర్ ప్రూఫ్, దుమ్ము ఆరే రోజు కేసు మారే క్యాలెండర్ గంట
పైలాలు: 9½, 10½ లైన్ 11.
కే కంపెనీకుమాత్ర క్యాలెండర్
No. Jewels Rs. nP.
211 All steel case 30 116—00
212 Rolledgold case 30 111—11
213 All steel case 25 110—00
214 Rolledgold case 25 105—00
215 All steel case 23 99—99
216 Rolledgold case 23 97—00
217 All Steel case 21 95—00
218 Rolledgold case 21 90—90
219 Rolledgold case Non W/P. 21 88—88
ఈ పదుపాయం వ్రవనథమం, మరం లభించదు.
MORISON WATCH CO.,
232, Dr. D. N. Road, Fort,
Tel:- 264192 BOMBAY-1.
TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703

సహారాలో మళ్ళీ ఫ్రాన్సుచే అణ్వస్త్ర పాటవ పరీక్ష

వోగ్గార్ పర్వతశ్రేణి వద్ద భూగర్భంలో జరిపిన వైనం

పారిస్, మే 7: ఫ్రాన్సు గత మంగళవారంనాడు సహారాలోని హోగ్గార్ పర్వతశ్రేణి వద్ద భూగర్భంలో ఒక అణ్వాయుధ పాటవపరీక్ష జరిపినట్లు నేడు వెల్లడిఅయింది.

ఈ విషయాన్ని పత్రికలకు సాయుధ దళాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఈ ప్రయోగం, పాటవపరీక్షలను కేసుకొన్న కార్యక్రమంలో భాగమే అని తప్పితే మరే వివరాలూ తెలపలేదు. అభిజ్ఞ వర్గాలవారు మాత్రం ఈ అణ్వాయుధం స్వల్ప శక్తికలదని అన్నారు.

దీనితో ఫ్రాన్సు ఇటువంటి పరీక్షలను ఆరింటిని జరిపినట్లయింది. ఈ వాటిలో రెండు భూగర్భంలో జరిగాయి.

అమెరికా పరీక్ష

అమెరికా కూడా ఇవ్వాళ నెవాడా వద్ద భూగర్భంలో ఒక అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది. ఆ అస్త్రంకూడా అంత శక్తివంతమైనది కాదని అణుశక్తి సంఘం ప్రకటించింది.

రష్యా రక్షణమంత్రి ప్రకటన

రష్యా రక్షణమంత్రి మార్షల్ రోడియాన్ మాలినోవ్‌స్కీ ఇవ్వాళ మాస్కోలో ఒక నోట్ మాట్లాడుతూ తమకేవం అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించే యోచన తమకు లేదని అన్నారు. 'అణ్వాయుధాలు వాడకం చేయుతున్నాయి. వాటి పాటవాన్ని ఎలాగు పరీక్షిస్తున్నారో వారు ఆలోచనం,' అని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి

డా॥ కట్జూ సంసిద్ధత

భోపాల్, మే 7: రాష్ట్రీయ కాంగ్రెసు శాసనపక్షం తమకు నాయకత్వం వహించమని కోరినే తాము తప్పక ముఖ్యమంత్రిపదవిని స్వీకరిస్తామని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, డా॥ కైలాసనాథ్ కట్జూ నేడు పత్రికా గోష్ఠిలో వెల్లడిచేశారు.

నాయకత్వం ఎవరు వహించాలనే అన్న విషయం పార్టీయే నిర్ణయించుకోవాలనివారన్నారు.

సర్వ ఎన్నికల్లో వోడిపోయిన డా॥ కట్జూ పర్శింగర్ నియోజక వర్గంనుండి జరిగిన వుపఎన్నికలో రాష్ట్రీ అసెంబ్లీకి తిరిగి ఎన్నికయ్యారు.

రాష్ట్రపతి ఎన్నికలో వోటులేయటానికి, పర్శింగర్ ప్రజలకు తమ కృతజ్ఞత తెల్పటానికి తాము భోపాల్ వచ్చామని వారు చెప్పారు.

చేటిరాత్రి వారు జబల్‌పూర్‌కు బయ్యి అవటమండి అలహాబాదు వెళ్ళారు.

శ్రీ సిద్ధారాజులు రెడ్డి మృతి

హైదరాబాదు, మే 7: ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు, రైతాంగ విప్లవ కోవిదులు అయిన శ్రీ సిద్ధారాజులు రెడ్డి నిన్న ఉదయం నాల్గింటిలో కాలధర్మం చెందారు.

పాణానికి పాణంగా ప్రేమించే భర్త ఉండగా-
ఆడది దూడలేని అందంలేదు, దవిదూడలేని ఆనందంలేదు
ఈ రహస్యం అర్థంకావాలంటే
ఈ థియేటర్లలో చూడండి...
బాబూ మూవీస్ వారి
మంచి మనసులు
డైరెక్షన్ ఆదుర్తి సుబ్బారావు
ప్రొడ్యూసర్ సి. సుందరం
శ్రీ ఫిలింస్ రిలీజ్
5 వ వారం
విజయవాడ ..... మారుతి
గుంటూరు ..... సరస్వతి
నెల్లూరు ..... కనకమహల్
విశాఖపట్టణం ..... విజయా
రాజమండ్రి ..... కుమారి
కాకినాడ ..... వెంకటేశ్వరా
విజయనగరం ..... కృష్ణా
ఏలూరు ..... కేసరి
తెనాలి ..... రత్నా
మచిలీపట్టణం ..... కృష్ణకిశోర్
భీమవరం ..... మినర్వా
గుడివాడ ..... గంగామహాల్
ఒంగోలు ..... వెంకటేశ్వరా
చీరాల ..... భవాని
అమలాపురం ..... వెంకటేశ్వరా
అనంతపురం ..... రఘువీర్
బళ్ళారి ..... రాయల్
కడప ..... కృష్ణా
కర్నూలు ..... వెంకటేశ్వరా
తిరుపతి ..... ప్రతాప్
తణుకు ..... పద్మశ్రీ
3 వ వారం
హైదరాబాద్ ..... కమాల్
సికింద్రాబాద్ ..... రాజేశ్వర్
వరంగల్ ..... శ్రీనివాసా
NVKR

నెండి తెర నవల అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ప్రతులకు: మధు బుక్సు, మొగల్‌రాజపురం, విజయవాడ. వెల: 75 న.పై. పోస్టేజి అదనం.